అందమునకు. నాణ్యతకు.
సింగార్ నగల నే వాడండి!
కేటలాగు ఉచితం.
సింగార్ గోల్డు కవరింగ్ వర్క్స్ (రిజిస్టర్డు)
H.O. మచిలీపట్నం (A.P.)

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 219

విజయవాడ, మంగళవారం 12-11-1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

శ్రీశైల క్షేత్రములో అఖిలభారత శ్రీశైల క్షేత్ర ఆర్య వైశ్య నిత్య అన్నదాన సత్రం కమిటీ (కంభం) వారి ఆధ్వర్యాన శివనామ సప్తాహం 10-11-68 నుండి 17-11-68 వరకు జరుగును. పూర్ణాహుతి 17-11-68. కాన భక్తాదులెల్లరు పాల్గొని భ్రమరాంబా మల్లికార్జునుల కృపకు పాత్రులు గా ప్రార్థన.
అఖిలభారత ఆర్య వైశ్యనిత్యాన్నపూర్ణసత్రం
(కంభం H. O.) :: శ్రీశైలం బ్రాంచి

68-69 లో కేంద్రంచే ఆంధ్రకు రు. 42.8 కోట్లు సహాయం

లోక్‌సభలో మొరార్జీ ప్రకటన

సహాయ చర్యలకు రు. 7.5 కోట్లు మంజూరు

నాగార్జునసాగర్‌కు అదనంగా రు. 5.5 కోట్లు యివ్వడానికి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, నవంబరు 11 :

ఆంధ్రప్రదేశ్‌కు 1968-69 సంవత్సరానికి గాను సహాయంగా కేంద్రం 42 కోట్ల 80 లక్షల రూపాయలు కేటాయించిందని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ ఏడాది రాష్ట్రంలో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలకుగాను రాష్ట్రానికి సహాయంగా ఏడున్నర కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. మొత్తం తొమ్మిది రాష్ట్రాలకు 34.13 కోట్ల రూపాయలు ఈ పద్దు క్రింద లభించిందని ఆయన చెప్పారు.

ఎనిమిది రాష్ట్రాలలో ప్రాజెక్టులకు మంజూరైన 25 కోట్ల రూపాయలలో భాగముగా నాగార్జునసాగర్‌కు అయిదున్నర కోట్ల రూపాయలు అదనంగా ఇవ్వడానికి హామీ యివ్వడం జరిగిందని ఆయన మరొక ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

———:o:———

వరదనీటి మళ్ళింపు చర్యలు

లోక్‌సభలో డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 11 : సాంకేతిక, ఆర్థిక అంశాల దృష్ట్యా వరద నీటి మళ్ళింపునకు పరిమితమైన అవకాశాలుగలవని నీటిపారుదల శాఖామంత్రి డాక్టర్ కె.ఎల్. రావు నేడు లోక్‌సభలో చెప్పారు.

దుస్సాధ్యమైన చోట్ల ఇలాంటి మళ్ళింపు చేపట్టడం జరుగుతున్నదని, ఆంధ్రలోని బుడమేరుపై ఇలాంటి మళ్ళింపునకు నిర్మాణం జరిగిందని ఆయన చెప్పారు. బుడమేరుకు వరద వచ్చినప్పుడు ఈ నిర్మాణం సహాయంతో సుమారు 8 వేల క్యూసెక్కుల నీటిని నేరుగా కృష్ణానదికి మళ్ళించి, తద్వారా విజయవాడ మీదుగా పోయే వరద నీటిని తగ్గించడం జరుగుతున్నదని ఆయన వివరించారు.

నాలుగవ ప్రణాళికలో వరదల అదుపు చర్యల పై ఖరారు నిర్ణయం జరుగవలసి ఉన్నదని ఆయన మరొక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

———:o:———

కుటుంబ నియంత్రణకు బ్రహ్మచర్య దీక్ష

న్యూఢిల్లీ, నవంబర్ 11 : ప్రభుత్వం తన కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా 'బ్రహ్మచర్య'ను ప్రోత్సహిస్తుందా అని నేడు లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శివనారాయణ ఆరోగ్యమంత్రిని ప్రశ్నించారు.

కుటుంబ నియంత్రణ అమలుకు బ్రహ్మచర్యం అనుసరించడం పట్ల ప్రభుత్వం అనుకూలంగానే వున్నదని ఆరోగ్యశాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ జవాబిచ్చారు.

కుటుంబ నియంత్రణ అనేది స్వచ్ఛంద కార్యక్రమమనీ, నిర్బంధ మేమీ లేదని ఆయన మరొక ప్రశ్నకు జవాబుగా తెలిపారు. ఎవరైనా అధికారి ఈ విషయంలో ఒత్తిడి తెచ్చినట్లు ప్రభుత్వ దృష్టికితెస్తే, ఆ అధికారిని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని ఆయన వివరించారు. (యు.ఎన్.ఐ)

విశాఖ రేవు మెరుగుపర్చవలసిన అవశ్యకత

జపా ప్రముఖుని వివరణ

హైదరాబాద్, నవంబరు 11: విశాఖ రేవును మరింత భారీ నౌకలు వినియోగించుకొనడానికి వీలుగా దానినివెంటనే మెరుగు పరచి ఆధునికం చేయాలని, జపాన్‌లో భారత ఇనుప ఖనిజాన్ని దిగుమతి చేసుకుంటున్న సంస్థ లన్నింటిలోకి పెద్దదైన ఫ్యూజీస్టీల్‌మిల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. తనబే నేడిక్కడనొక్కి చెప్పారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం విశాఖరేవులోగల సదుపాయాలు "ఏమాత్రం సంతృప్తి కరంగా లేవ"ని పేర్కొన్నారు. జపాన్ ఇనుప ఖనిజం దిగుమతులను దెబ్బతీస్తున్న ముఖ్య సమస్య లిదే నన్నారు.

రష్యాచే జాండ్-6 వ్యోమనౌక ప్రయోగం

మాస్కో, నవంబరు 11 : చంద్రుని దిశగా మానవరహితమైన వ్యోమ నౌకను తాము ప్రయోగించినట్లు సోవియెట్ యూనియన్ నేడు ప్రకటించింది.

జాండ్—6 అనే ఈ నౌకను నిన్న ప్రయోగించారు. ఇంతకుముందు ప్రయోగించిన జాండ్—5 వ్యోమ నౌక చంద్రుని చుట్టూ పరిభ్రమించి హిందూమహాసముద్రములో దిగింది.

ఎగుమతి, దిగుమతులకు సక్రమ అవకాశాలు

లోక్‌సభలో మొరార్జీ వివరణ : విదేశీ వనరుల సద్వినియోగానికై సూచన

న్యూఢిల్లీ, నవంబరు 11.

విదేశీ వనరులను జాగ్రత్తగా వినియోగించుకుని, మన ఎగుమతులను తగినంతగా మెరుగుపరుచుకుంటే ఈ యేడాదిలో మిగిలిన కాలంలో అవసరమైన దిగుమతులను సక్రమంగా సాధించుకునే అవకాశం కలదని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ ఎస్. ఆర్. దామని అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఈ ఏడాదిలో 161.64 మిలియన్ల డాలర్ల విదేశీ సహాయానికి హామీ రాగా, ఒప్పందాలద్వారా ఇంత వరకు 32.52 మిలియన్ డాలర్ల మేరకు లభించినదని, ప్రాజెక్టేతర సహాయం క్రింద గత సెప్టెంబరు వరకు 215.15 మిలియన్ డాలరుల వరకు లభించినదని చెప్పారు.

విదేశాలలో భారతీయుల బ్యాంకు ఎకౌంట్లు

రిజర్వు బ్యాంకు కంట్రోలు క్రింద అనుమతిపైన విదేశాలలో భారతీయ పౌరులకు 8.12 కోట్ల రూపాయల మేరకు బ్యాంకు ఎకౌంట్లు కలవని (1967 సెప్టెంబరు వరకు) ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో శ్రీ నిహాల్‌సింగ్ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

రిజర్వు బ్యాంకు నుంచి ముందుగా అనుమతి పొందకుండా విదేశాలలో ఎకౌంట్లు పెట్టడం 1947 విదేశమారక ద్రవ్య చట్టాన్ని ఉల్లంఘించడమే కాగలదని, ఈ విషయాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిర్వాయం తనిఖీ చేస్తుందని విదేశీ ద్రవ్య చట్టాన్ని గత మూడేళ్ళలో ఉల్లంఘించిన కొంతమందికి జరిమానాలు విధించబడినవని చట్టానికి వ్యతిరేకంగా విదేశాలలో ఎంత డబ్బు వున్నదో అంచనా వేయడం కష్టమని ఉపప్రధాని పేర్కొన్నారు.

1967 జనవరినుంచి 1968 సెప్టెంబరువరకు జరిగిన దాడులలో 1.22 కోట్ల రూపాయల విలువ గల అక్రమ నిల్వ సరుకును, వస్తువులను నిషా అధికారులు స్వాధీనపరుచుకున్నారని శ్రీ ఎ. ఎన్. పాండే ప్రశ్నకు ఉపప్రధాని సమాధానంగా చెప్పారు. 201 కేసులలో దర్యాప్తు జరిగి 36 కేసులలో శిక్షలు పడినవని తెలిపారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై అమెరికాలో వైద్య చికిత్స పొందడానికి భారత ప్రభుత్వం 8125 డాలర్లు మంజూరు చేసిందని శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ప్రశ్నకు మంత్రి సమాధానంగా చెప్పారు.

మెసర్స్ డాబ్సల్ (ప్రైవేట్) లిమిటెడ్ విదేశీమారక ద్రవ్యం విషయంలో అవకతవకలపై వచ్చిన ఆరోపణలు గురించి దర్యాప్తు జరుగుతున్నదని శ్రీ కామేశ్వరసింగ్ అడిగిన ప్రశ్నకు ఉపప్రధాని సమాధానంగా చెప్పారు.

శ్రీ బుల్లయ్య

ఆంధ్ర విశ్వవిద్యాలయం కొత్త ఉపాధ్యక్షులు

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11: రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ యల్. బుల్లయ్య ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడుగా నియమించబడినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఉపాధ్యక్ష పదవికి ఆచార్య శ్రీ కె. శ్రీనివాస అయ్యంగార్ సమర్పించిన రాజీనామాను చాన్సలర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ ఆమోదించిన మీదట వారి స్థానే శ్రీ బుల్లయ్య నియామకం జరిగింది.

పొగాకు ఎగుమతుల అభివృద్ధి మండలి

ఆంధ్రకు మార్పు : సూచన పరిశీలనకు కేంద్రం హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 11: ఆంధ్రప్రదేశ్ ఎగుమతుల అభివృద్ధి శాఖామంత్రి శ్రీ కె. వి. నారాయణ రెడ్డి కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్‌ను కలిసికొని దేశంనుంచి పొగాకు ఎగుమతులలో 90 శాతం ఆంధ్రనుంచే జరుగుతున్నదనీ అందువల్ల పొగాకు ఎగుమతి అభివృద్ధి మండలిని మద్రాసునుంచి ఆంధ్రకు తరలించవలసిఉన్నదని గట్టిగా చెప్పారు.

ప్రత్యేక పొగాకు బోర్డును ఏర్పాటు చేసి, దీని ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పాలని కూడా ఆయన సూచించారు.

ఈ సూచనలను తప్పక పరిశీలించగలమని శ్రీ దినేష్‌సింగ్ హామీ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఆంధ్రనుంచి ఎగుమతుల అభివృద్ధి పట్ల కేంద్రమంత్రి హర్షాన్ని వ్యక్తం చేశారు.

———:o:———

హైదరాబాద్‌లో ఫాదర్ ఫెరర్

మంగళవారం గుంటూరుకు ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11: ఫాదర్ ఫెరర్ ఇవ్వాల విమానంలో ఢిల్లీనుంచి హైదరాబాద్ వచ్చారు. తమకు వీలు వుండగనుక గుంటూరు బిషప్ అహ్వానం పై ఆంధ్రప్రదేశ్‌కు వచ్చామని, వుండడానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని తాము ఇంతవరకు ఏమీ అడగలేదని రేపు గుంటూరు వెడతామని, వెళ్లేలోగా ముఖ్యమంత్రిని కలుసుకుంటామని ఆయన పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఇక్కడ వుండడానికి కూడా ఏదో హోటల్‌లోనే వసతి చూసుకుంటామని ఆయన అన్నారు.

గుంటూరుజిల్లాలో వెనుకబడిన ప్రాంతాలను తాను త్వరలో పాదయాత్ర చేసి దర్శించగలనని ఫాదర్ ఫెరర్ చెప్పారు. ఆ నిమ్మట అక్కడ ఏ కరమైన కార్యక్రమాలు చేపట్టాలో, ఎంత కాలం ఉండాలో ఆలోచించగలమన్నారు.

1952లో భారతదేశానికి వచ్చి మహారాష్ట్రలోని పున్మాడ్‌లో, ఛర్చల వివాదం ఏర్పడినదాకా నివసిస్తూ వచ్చిన ఫాదర్ ఫెరర్ తాము భారతదేశాన్ని ఎంతో ప్రేమిస్తున్నామని అన్నారు. నిజానికి తాను భారతీయుడనని చెప్పుకోవడానికి గర్విస్తున్నానికూడా ఆయన చెప్పారు. భారతదేశం చాలా వెనుకబడి ఉన్నదని, ఈ వెనుకబడినతనాన్ని నిర్మూలించడంలో తాము శక్తికొంది కృషిచేయాలని ఎంతగానో

(మిగతా 5 వ పేజీలో

ప్రభుత్వ శాఖల అదనపు ఖర్చులపై అదుపు చర్యలు

పబ్లిక్ ఎకౌంట్స్ సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబర్ 11 :

'పార్లమెంటు ఆమోదించిన ఖర్చుకన్నా అదనంగా జరిగే ఖర్చులను అత్యంత కనీసస్థాయికి తగ్గించేందు'కు తగు చర్యలు గైకొనవలసిందని పబ్లిక్ ఎకౌంట్స్ సంఘం ఆర్థిక మంత్రిత్వశాఖను తరచు కోరింది.

1966—67లో అదనపు ఖర్చుకు సంబంధించిన సంఘం నివేదిక నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది. ఆ ఏడాది జరిగిన అదనపు ఖర్చు 1965—66లో అదనపు ఖర్చుకన్నా ఎక్కువగా వున్నందుకు సభ ఆందోళన వ్యక్తం చేసింది.

పార్లమెంటు ఆమోదించినదాన్నిమించి ఖర్చుజరగడానికి కారణాలు తెల్పడంలో వివిధ శాఖలు ఆలస్యం చేస్తున్నందుకు సంఘం విచారం ప్రకటించింది. నిర్ణీత వ్యవధి అయిన రెండు మాసాల కాలంలోను, అదనపు ఖర్చుకు సంబంధించి ఒక్క పత్రం కూడా అందలేదని నివేదిక వివరించింది.

నిరంతరమై పోతున్న యిలాంటి జాప్యాలను నివారించేందుకు సూత్రాలను రూపొందించవలసిందని గత లోక్ సభకు సమర్పించిన నివేదికలో ఆర్థిక మంత్రిత్వశాఖకు చేయబడిన సిఫార్సును సంఘం ప్రస్తావించింది. ఇలాంటి జాప్యాలవల్ల సంఘం కార్యక్రమం దెబ్బతినడమేగాక, పార్లమెంటుకు అదనపు ఖర్చులను క్రమబద్ధం చేయడంలో కూడా ఆలస్యం జరుగుతుందని నివేదిక పేర్కొన్నది.

పార్లమెంటు ఆమోదించిన ఖర్చుకన్నా అదనంగా జరిగిన ఖర్చు అనధికారికంగా జరిగినట్టేనని, యిది పార్లమెంటరీ అదుపునకు విరుద్ధమని వివిధ మంత్రిత్వ శాఖలు గమనించాలని సంఘం వ్యాఖ్యానించింది.

మంత్రిత్వశాఖలు అదనంగా చేసిన ఖర్చులపై సత్రాలు దాఖలు చేయడంలో జరుగుతున్న ఆలస్యాలను కనీస స్థాయికి తగ్గించడంపై ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి అందిన పత్రాన్ని సంఘం సూత్రంగా ఆమోదించింది.

ఆడిటర్ జనరల్‌తో సంప్రదించి, ఈ అలవాట్ల నివారణకు గట్టి పద్ధతి నిర్ణయించడం జరుగుతున్నదని ఆర్థిక మంత్రిత్వశాఖ సంఘానికి తెలియజేసింది. ఈ పద్ధతి 1967—68 నుంచి అమలులోనికి వచ్చింది.

వియత్నాం సమస్యకు సముచిత పరిష్కారం

ఎట్టి జాగులేకుండా కృషిచేయగలనని అమెరికా నూతనాధ్యక్షుడు నిక్సన్ హామీ

వాషింగ్టన్ నవంబర్ 11

వచ్చే జనవరి 20 వ తేదీన అధ్యక్షుడనీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనవసర జాప్యంలేకుండా వియత్నామ్ యుద్ధాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి గట్టి కృషి చేయగలనని అమెరికా నూతనాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ హామీయిచ్చారు.

అమెరికా 'న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్' అనే వారపత్రిక విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో నిక్సన్ పై విధంగా చెప్పారు.

ఈ ఇంటర్వ్యూలో శ్రీ నిక్సన్ ఇంకా ఇలా పేర్కొన్నారు :

"వియత్నామ్ యుద్ధాన్ని గౌరవప్రదమైనరీతిలో కొత్త ప్రభుత్వం సత్వరంగా పరిష్కరిస్తుందన్న ఆశాభావంతో అమెరికా ప్రజలు వున్నారని నేనుఅభిప్రాయపడుతున్నాను.

"అందుచేత నేను శాంతియుత పరిష్కారాన్నిగాని లేదా శాంతిసాధనకు ఖచ్చితమైన మార్గాన్నిగాని ఏర్పరచగలనని హామీ యిస్తున్నాను."

అయితే వియత్నామ్ యుద్ధపరిసమాప్తికి తాను ఏ మార్గాలు అనుసరించేదీ ఆయన చివరలు వెల్లడించలేదు.

ఎన్నికల ప్రచారాన్ని ప్రస్తావించిన సందర్భంలో, తాను హ్యాబర్స్ హంఫ్రీని వోడించగలగడానికి కారణం, వియత్నామ్ సమస్యపై జాన్సన్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపట్ల ప్రజలు అసంతృప్తి చెందడం, జాన్సన్ ప్రభుత్వ కార్యకలాపాలలో ప్రజలకు విశ్వాసం లేకపోవడం అని నిక్సన్ పేర్కొన్నారు.

"లక్ష్యమేది లేకపోవడం, వియత్నామ్ విషయంలో నిరాశ, ఆందోళన, అంగీకారయుతమైన ప్రయోజనాలు లేకపోవడం ప్రజలలో తీవ్రమైన అశాంతి చెలరేగడానికి కారణమైంది.

"ప్రయోజనాత్మకమైన ఆలోచన, మార్గం వీటిని కనుగొనడమే ఈనాటి ప్రధాన కర్తవ్యం. ప్రభుత్వం సక్రమంగా వ్యవహరిస్తున్నదన్న భావాన్ని ప్రజలలో కలిగించాలి. మన సాంఘిక వ్యవస్థలో అశాంతి, అస్తవ్యస్త పరిస్థితి ఏర్పడినదన్న ఆందోళన ప్రజలలో ఏర్పడడం నేను ఎన్నికల ప్రచార సందర్భంలో గమనించాను.

"ఈ సంక్షోభ సమయంలో ప్రభుత్వ రథానికి సరిఅయిన సారథి లేకపోవడాన్ని కూడా గమనించాను.

"పునర్వ్యవస్థానం జనింపజేయాలన్నదే మన ప్రజల సమిష్టి కోరిక. కొత్త ప్రభుత్వం ఈ విశ్వాసాన్ని పునరుద్ధరింపజేయగలదని, ఉద్రిక్తతను, అనిశ్చితస్థితిని త్వరలోనే రూపుమాపగలదని హామీ యిస్తున్నాను."

జాన్సన్, నిక్సన్ సమావేశం

అధ్యక్షుడు జాన్సన్, రిచర్డ్ నిక్సన్‌లు ఎన్నికల అనంతరం నేడిక్కడ ప్రథమంగా సమావేశమవుతున్నారు.

వీరు అన్ని విషయాలతోపాటు వియత్నామ్ సమస్యపై ప్రధానంగా చర్చిస్తారు.

జనవరి 20 వ తేదీన కొత్త రిపబ్లికన్ ప్రభుత్వానికి అధికారం బదిలీచేసే విషయంపై కూడా ఇద్దరు నాయకులు సంభాషిస్తారు.

దక్షిణవియత్నామ్ వైఖరి ఫలితంగా పారిస్ చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించడానికి వీరు ప్రయత్నిస్తారు.

రిచర్డ్ నిక్సన్ ఫ్లారిడాలోనికి బిస్కేన్ నుంచి భారత కాలమానం ప్రకారం నేటిరాత్రి 11 గంటలకు విమానంలో వాషింగ్టన్ చేరుతారు.

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

లోక్‌సభలో చర్చ ప్రారంభం : కేంద్రసిబ్బంది సమ్మెపట్ల ప్రభుత్వ వైఖరిపై ప్రతిపక్షాలవిమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 11 :

కేంద్ర మంత్రివర్గంపై జనసంఘ సభ్యుడు శ్రీ కె. ఎల్. గుప్త అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు, లోక్‌సభ నేడు అనుమతించింది. స్వతంత్ర పార్టీ మినహా మిగతా ప్రతిపక్షాలన్నీ తీర్మానాన్ని బలపర్చాయి.

సభాపతి శ్రీ సంజీవరెడ్డి ప్రతిపక్షాలను, ప్రభుత్వాన్ని సంప్రదించి, తీర్మానం వెంటనే చర్చకు తీసుకుంటున్నట్లు ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటిస్తూ, జనసంఘ సభ్యుడు శ్రీ కన్వర్‌లాల్ గుప్తా ప్రవేశపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చకు లోక్‌సభన నేడు అనుమతి ఇచ్చింది. ప్రతిపక్షాలకు చెందిన 50 మందికిపైగా సభ్యులు శ్రీ గుప్తా తీర్మానాన్ని బలపరుస్తున్నట్లు ప్రకటించారు.

స్వతంత్రపార్టీ సభ్యులు మినహా, మిగతా ప్రతిపక్ష సభ్యులంతా శ్రీ గుప్తా తీర్మానాన్ని సమర్థించారు.

"మంత్రిమండలిపై సభ అవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నది"అని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకు అనుమతి ఇవ్వడానికిముందు సభాపతి మాట్లాడుతూ, ఇలాంటి15తీర్మానాలకు నోటీసులువచ్చినవని, అయితే వీటిలో మొదటిది శ్రీ కన్వర్‌లాల్ గుప్తానుంచి వచ్చినది అని చెప్పారు. ఈ తీర్మానంపై చర్చకు ఎప్పుడు సిద్ధపడేది అధికార వర్గ సభ్యులు తెలపాలని ఆయన కోరారు.

ప్రధానమంత్రి సమాధానమిస్తూ తాము సిద్ధంగానే వున్నామన్నారు. అప్పుడు చర్చ వెంటనే ప్రారంభమవుతుందని సభాపతి ప్రకటించారు. ఈ చర్చకు ఎంత సమయం కేటాయించాలి అన్న విషయం కార్యక్రమాల సలహా సంఘం మధ్యాహ్నం నిర్ణయిస్తుంది.

కన్వర్‌లాల్ గుప్తా ప్రసంగం

సెప్టెంబర్ 19 వ తేదీన కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెజరపకుండా నివారించడంలో "త్రివంగ విఫలమైన కారణంగా" ప్రభుత్వం రాజీనామా చేయాలని శ్రీ కన్వర్‌లాల్‌గుప్తా కోరారు.

ఆయన మంత్రిమండలిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ఉద్యోగుల కోర్కెలను ప్రధానమంత్రి, ప్రభుత్వం పరిష్కరించగలిగి వున్నట్లయితే, సమ్మె జరిగివుండేది కాదన్నారు.

ఉద్యోగుల ప్రతినిధులతో మాట్లాడి, సమ్మెకు పూనుకొనవలదని సిబ్బందికి విజ్ఞప్తి చేయడానికి బదులు ప్రభుత్వం విస్తృతాధికారాలు గైకొని ఒక ఆర్డినెన్స్ జారీచేసి, పాకిస్తానో లేక చైనా దేశమో దాడిజరిపిందన్న రీతిలో దేశమంతటా విస్తృతంగా పోలీస ఏర్పాట్లు చేసిందని ఆయన అన్నారు.

ప్రభుత్వం న్యాయశాస్త్రాన్ని, రాజ్యాంగాన్ని "హతం చేసిందని", 60 లక్షలమంది ప్రభుత్వోద్యోగుల భావాలను "అణచివేసిందని" ఆయన ఆరోపించారు.

రాష్ట్రపతిపాలన అమలులో వున్న ఉత్తర ప్రదేశ్‌లో "అశాంతి" వెంకొని వున్నదని అన్నారు. ప్రజలకు రక్షణ ఇవ్వవలసిన పోలీసులు నేరస్థులవలె వ్యవహరిస్తున్నారని, ఇక్కడ కూడా ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైనదని ఆయన అన్నారు.

సాధారణంగా ప్రధానమంత్రి లాటిన్ అమెరికా పర్యటన నుంచి తిరిగివచ్చినప్పుడు సభ ఆమెకు స్వాగతం ఇవ్వవలసి వుండగా కాని గత రెండుస్థర మాసాలుగా దేశంలో జరిగిన సంఘటనలు దేశగౌరవప్రతిష్ఠలను తగ్గించేసినవని జనసంఘం సభ్యుడు పేర్కొన్నారు.

ప్రభుత్వోద్యోగుల సమ్మెను గురించి ఆయన విపులంగా ప్రస్తావిస్తూ, జవహర్‌లాల్ నెహ్రూ ఎప్పుడూ తన స్వంత కుటుంబ సభ్యులుగా భావించే ప్రభుత్వోద్యోగులపై సెప్టెంబర్ 19 వ తేదీన కాల్పులు జరిగినవని, వారిపై హింసాకాండ జరిగిందని, వేలాది మంది గాయపడ్డారని, 5 వేలమంది అరెస్టయినారని, 65 వేలమందిని సర్వీసులనుంచి తొలగించారని చెప్పారు. అవసర ప్రాతిపదికపై కనీస వేతనం నిర్ణయించాల్సిన తమ కోర్కెను మధ్యవర్తి తీర్పుకు నివేదించవలసిందిగా వారు

(మిగతా 5 వ పేజీలో)

రాష్ట్రంలో కొత్తప్రాజక్టుప్రాంతాల అభివృద్ధికి విదేశ సహాయం

ఆంధ్ర కృషి : నాగార్జునసాగర్, తుంగభద్ర, కర్నూలు—కడప కాల్వల ఆయకట్లు అభివృద్ధికి సమగ్ర పథకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) న్యూఢిల్లీ, నవంబర్ 11 :

నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువకాలువ, దిగువకాలువ, కర్నూలు-కడప కాల్వల ఆయకట్లు అభివృద్ధికి ఉద్దేశించిన సమగ్ర పథకాన్ని అమలు చేయడానికి విదేశ సంస్థలనుంచి ఆర్థిక సహాయాన్ని పొందడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో ప్రయత్నం చేయగలదని రాష్ట్ర సహకార శాఖా మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నేడిక్కడ 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో చెప్పారు.

ఈ సమగ్రపథకం కోసీప్రాజెక్టు ప్రాంతంలో తలపెట్టినటువంటిదేనని ఆయన చెప్పారు.

భూమిని లాయకి చేయడం, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం, ఎరువులు, నిత్యావసరాలు సరఫరా, గిడ్డంగి సౌకర్యం ఏర్పాటు మొదలైనవాటిని యీ పథకంక్రింద ఏర్పాటు చేస్తారు.

నాగార్జునసాగర్ కుడి, ఎడమకాల్వల ప్రాంతాలలో యీ పథకం అమలుకు ఏటా కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా. రాష్ట్ర ఆర్థికవనరులు పరిమితంగా ఉన్నందున, యిందుకు కొన్ని అంతర్జాతీయ సంస్థల నుంచి సహాయాన్ని పొందాలని తలపెట్టారు. ఈ సంస్థలలో ప్రపంచబ్యాంకు, ప్రపంచ ఆహార, వ్యవసాయసంస్థ, కెనడాసంస్థ మొదలైనవి ఉన్నాయి.

కోసీప్రాజెక్టుకు సంబంధించి ఇలాంటి పథకం కేంద్రప్రభుత్వం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

శ్రీ విజయభాస్కరరెడ్డి నిన్న జాతీయ సహకార అభివృద్ధిసంస్థ డైరెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యంతోను, కార్యదర్శి శ్రీ చిట్‌లోను సంప్రదింపులు జరిపారు.

కేంద్ర సహకారశాఖ సహాయమంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామిని కూడా శ్రీ విజయభాస్కరరెడ్డి కలిసికొన్నారు.

జాతీయ సహకార అభివృద్ధి సంస్థ సహాయంతో ఆంధ్రలో నెలకొల్పిన 120 సహకార రైస్‌మిల్లులకు రు. 50 లక్షలు సహాయం చేయవలసినదిగా కేంద్రమంత్రిని కోరారు.

ఈ సహాయం లభిస్తే, యీ మొత్తాన్ని పూచీపెట్టి, స్టేట్‌బ్యాంకునుంచి నాలుగు కోట్ల రూపాయల ఋణాన్ని తీసుకునేలా కలగుతుందని శ్రీ రెడ్డి నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు. కేంద్రమంత్రి తగు సహాయం చేయడానికి ప్రయత్నించగలమని హామీ ఇచ్చారని కూడా ఆయన తెలిపారు.

కాకినాడకు తుఫాన్ సూచన

మద్రాసు, నవంబరు 11: బంగాళాఖాతంలో తుఫాన్ వచ్చే 24 గంటలలోను కాకినాడ సమీపంలో తీరాన్ని దాట వచ్చునని వీసంబాకంలోని వాతావరణ పరిశోధనాలయం వారు పేర్కొంటున్నారు.

కాకినాడకు ఆగ్నేయంగా 350 కిలోమీటర్ల దూరంలో నేటి ఉదయం 8.30 గంటలకు తుఫాను కేంద్రీకృతమైంది.

వచ్చే రెండు రోజులలో శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో వర్షాలు కురియవచ్చు. గంటకు సూరు కిలో మీటర్ల వేగంతో గాలి వీయవచ్చు.

ఆంధ్ర పచిత్ర వారపత్రిక చదువండి

మద్రాస్ IX అసిస్టెంట్ సిటీ సివిల్ జడ్జి కోర్టు

O. S. No. 2551/1968

వాది: జే. రాధాకృష్ణమూర్తి.

ప్రతివాది: చింతపాటి సత్యనారాయణ రాజు, నెం. 3, 3వ వీధి, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17.

రు. 3930 మరియు ఖర్చులకు డాఖలు చేయబడిన పై అండర్ టేకింగ్ దావా 27—11—68 తేదీ 11 గంటలకు విచారింపబడుటకై వాయిదా వేయబడి యున్నది. ఆ దినం నీవు కోర్టు కు హాజరు కానియెడల, దావా ఎక్సుపార్టీగా డిక్రీ యివ్వబడును.

పి. వీరరాఘవన్ & వి. సంపత్‌కుమార్ వాది తరపు అడ్వకేట్లు, మద్రాస్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్ట్స్ వింగ్)

లింగంగుంట్ల (నరసరావుపేట-మార్కాపురం) గుంటూరుజిల్లా యందలి వర్క్సు షాపు మరియు మిషనరీ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌వారిచే, యీ క్రింది స్పెషిఫికేషనులుగల 53 KM ఆఫ్ 7/102 ACSR కండక్టర్ నన్నలు చేయుటకై తేది 15—12—68 న లేక అంతకుముందుగా చేరునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. కోడ్ పేరు. Weasel.
2. స్టాండర్డ్‌వైర్ వ్యాసం ఇంచీలో: (ఎ) అల్యూమినియం 6/102" (బి) ఉక్కు 1/102"
3. అల్యూమినియం క్రాస్ యేరియా: 0.04840 చ॥ అం.
4. 1000 గజములు సుమారు తూకం: 257.7 పౌండ్లు.
5. స్టాండర్డు తూకానికి పరిచేసినప్పుడు 20° వంతున లెక్కింపబడిన రెసిస్టెన్స్: 1000 గజములకు 0.8331 ohms.
6. కండక్టరుయొక్క సుమారు ఆశరుత్తు: 2,500 పౌండ్లు

కావలసిన పరిమాణం: 53 కిలోమీటరు, టెండరు షెడ్యూలునకు రు. 5—10 రూపాయలు లేక మనియార్డరుగా తేది 8—11—68 నుండి వెళ్లించి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, వర్క్సుషాప్స్ అండ్ మెషినరీ డివిజన్, లింగంగుంట్ల, (వయా) నర్సరావుపేట (రైల్వేస్టేషన్) గుంటూరుజిల్లా (ఎ. పి) వారి నుండి పొందవచ్చును.

లింగంగుంట్ల, గుంటూరు జిల్లా. (ఎ. పి.) తేది 6-11-68

బి. రామచంద్రరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వర్క్సుషాపు & మెషినరీ డివిజన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

శ్రీశైలము ప్రాజెక్టు సివిల్ సర్కిలు

శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు నెం. 2/68—69

1. ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలుచేసిన టెండర్లు K—2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సివిల్ సర్కిలు మూవరి టెండర్స్ బాక్సులోనివారిచే, శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు 12—12—1968 తేది సాయంత్రము 4-00 గంటలవరకు తీసుకొనబడును.

పని పేరు: శ్రీశైలం డాము బ్లాకులు 7, 8, 9 మరియు 10 లలో ఈ క్రింద నుదహరించిన విభాగములలో రాతి కట్టడము.

	వివరములు	ధరావత్తు	కాంట్రాక్టు కాల పరిమితి
(i)	విభాగము 'ఎ'— (డాము హీల్ నుండి డాము యూత్రిస్ దిగువ 19.81 మీటర్లు — అనగా 65 అడుగుల వరకు) నందు EL. 152.4 మీ॥ అనగా EL 500 అ॥ వరకు.	రూ. 14,000	4 మాసములు
(ii)	విభాగము 'బి'— (డాము యూత్రిస్ దిగువ 19.81 మీటర్లు అనగా 65 అడుగుల నుండి 63.40 మీటర్లు అనగా 208 అడుగుల దిగువవరకు) నందు EL. 152.4 మీ॥ అనగా EL 500 అ॥ వరకు.	11,900	3 మాసములు
(iii)	విభాగము 'సి'— (డాము యూత్రిస్ దిగువ 63.40 మీటర్లు అనగా 208 అడుగుల నుండి 83.97 మీటర్లు అనగా 275 అడుగుల దిగువ వరకు) EL 152.4 మీ॥ అనగా EL. 500 అ॥ వరకు.	3,700	1½ మాసములు

2. టెండరు ఫారములు ఖరీదు రు. 30-90 (ముప్పది రూపాయల తొంభై పైసలు)
3. టెండరు ఫారములకు దరఖాస్తులు మూవరు ఇంజనీరు, సివిల్, వారి వద్ద నలభై అసిస్టెంటు, శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, (శ్రీశైలం డాము తూర్పు పొడ్డు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ చిరునామాకు పంపుకొనవలయును. టెండరు ఫారముల ఖరీదు శ్రీశైలము ప్రాజెక్టులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్రాంచీలో, Pay and Accounts Officer, శ్రీశైలము ప్రాజెక్టు వారి ఖాతాకు డబ్బుగా గాని, లేక నూర్కాపురము (కర్నూలు జిల్లా) సబ్ ట్రెజరీలో "P.W. I Remittances" ఖాతాకు చలానాగా గాని చెల్లించి, సదరు డ్రాఫ్టు గాని లేక చలాను గాని దరఖాస్తులో పంపవలయును.
4. టెండరు ఫారము కు దరఖాస్తులు 27-11-68 తేదీలోగా పంపుకొనవలయును.
5. టెండరు ఫారములు ఆఫీసు పనిచేసు సమయములో 1-12-68 తేది తర్వాత ఆఫీసు నందు దొరకును. పోస్టుద్వారా పంపబడవు.
6. టెండరు ఫారముల ఖరీదు ఒక పర్యాయము చెల్లించిన పిమ్మట ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.
7. ఒక రూపాయలు పైబడి విలువగల పనులకుగాను రిజిస్టరు చేయించుకొన్న కంట్రాక్టర్లు మాత్రమే రిజిస్టేషను నంబరు జతపరచి దరఖాస్తులు పెట్టుకొనవలయును.

షరా — శ్రీశైలము ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు వారి వద్ద రూ. 50,000/- ల నిలకడ ధరావతు జమచేసుకొని, సదరు నిబంధనలు బాండు పూర్తిచేసిన కంట్రాక్టర్లు పై ధరావతు మొత్తములో 2/5 వంతు చెల్లించుటకు అనుమతి యివ్వడమైనది.

జె. రాజారావు, మూవరు ఇండింగు ఇంజనీరు, శ్రీశైలం ప్రాజెక్టు సివిల్ సర్కిలు.

శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, తేది: 1—11—68

శ్రీశైల క్షేత్రమున మహా దుర్దయోగము 11-11-68నుండి 21-11-68 వరకు పూర్ణాహుతి 21-11-68 తేదీన జరుగుచున్నది. శ్రీశైల దేవస్థానము

కానలేను

తేదీ లెక్చరర్స్ ఎస్. ఎ. లేక బి. ఎ. (హానర్స్) I లేక II క్లాస్ ఇంగ్లీషు మరియు సాంఘికశాస్త్రంలో 50 శాతము మార్కులు పొందియుండవలెను. రిజిస్టార్ ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారికి డూప్లికేటు కాపీ పంపుతూ 15—11—1968 న తేదీలోగా కరస్పాండెంట్, జె. ఎమ్. జె. స్ట్రీట్ కళాశాల, వెనారికి దరఖాస్తులు పంపవలయును.

కరస్పాండెంట్.

ప్రకటన

మా ట్రావెలింగు సుమాస్తా రామనాథం సత్యనారాయణ దాసు నమూనాలకు నెల్లి రెడ్డిగూడెంలో 30-10-68 న బస్సుపక్కి నత్తెనపల్లి వస్తూనుండగా మాకంపెనీలోలాలు 1 మొ. 95 పేజీలు వ్రాయబడిన 96 మొ. 100 పేజీలు భారీగా వున్న రశీదు పుస్తకము పోయినది. ఎవరికైనా దొరికినచో వెంటనే మా కంపెనీకి ఎప్పచెప్పవలసినదిగా ప్రార్థన. తగిన బహుమతి యివ్వగలము.

అన్నం వెంకటనారాయణ & సన్స్ హోల్‌సేల్ వస్త్రముల వ్యాపారం, నత్తెనపల్లి, గుంటూరుజిల్లా, తంతి: డైమండ్. ఫోన్:22.

సి.పి.డబ్ల్యు.డి. హైద్రాబాద్

హైదరాబాదు, యందు సర్వే అండ్ ఇండియా ట్రైనింగ్ డైరెక్టరేట్ మరియు రీజినల్ సర్కిల్ ప్రొడక్షన్ ట్రైనింగ్ సెంటరు నిర్మించుటకు అనువుగా 60 ఎకరముల భూమిని తయారు చేయుటకై ఎగ్జిక్యూటివ్ యింజనీరు, హైదరాబాద్ సెంట్రల్ డివిజను, సి. పి. డబ్ల్యు. డి., సుల్తాన్‌బజార్, హైదరాబాదు—1 వారిచే సీల్డు అయిటమ్ రేట్ టెండర్లు 25—11—68నవతేదీవరకు కోరబడుచున్నవి. యస్. హెచ్:హార్టికల్చర్ పని (సేన్II). ఎస్టిమేటు మొత్తం రూ. 37,940/-. టెండరు ఫారంధర రూ. 5/-. గార్డెన్ ఆర్టిటెక్ట్స్ మరియు హార్టికల్చర్ స్పెషలిస్టులు కూడా యీ పనికి టెండరు చేయగలరు. మిగిలిన వివరములకు 13—11—68తేదీఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

dsvp 635(692)/68

దేశీయావసరాలకు తగినంత ఉక్కు

వచ్చే రెండేళ్లవరకు లభ్యం : ఆ తర్వాత ఉత్పత్తి స్థాయి పెంచడానికి చర్యలు

న్యూఢిల్లీ నవంబరు 11

పూర్తిగా తయారైన ఉక్కు ప్రస్తుతం నుండి దేశంలో 68 లక్షల 41 వేల టన్నుల మేరకు కలదని పండుగెత 1970-71 వరకు ఈ మేరకు దేశీయావసరాలకు సరిపోతుందని ఆర్థిక సరిశోధనల జాతీయమండలి వెల్లడించింది.

కేంద్ర ఉక్కు, గనుల మంత్రిత్వ శాఖ కోరికపై ఈ మండలి వారు మన దేశంలో ఇనుము, ఉక్కు దీర్ఘకాలిక అవసరాలను గురించి పరిశీలించారు.

పూర్తిగా తయారైన ఉక్కు అవసరాలు 1975—76 నాటికి కోటి 5 లక్షల టన్నుల మేరకు పెరుగుతాయని, ఆ నాటికి దేశీయ ఉత్పత్తిలో 20 లక్షల 58 వేల టన్నుల మేరకు లోటు వుంటుందని ఈ లోటు భర్తీ చేయడానికి తగు చర్యలు గైకొనవలసి వుంటుందని పరిశోధన మండలి సూచించింది.

బొకారో కర్మాగారం రెండవ దశను కూడా చేపట్టి, 1975—76 నాటికి పూర్తి చేయబడితేనే లేదా రూర్కెలా లేక దుర్గాపూర్ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి పెంచితేనే ఈ లోటు భర్తీ కాగలదని పేర్కొన్నారు.

1980—81 సంవత్సరం నాటికి 153 లక్షల 75 వేల టన్నుల ఉక్కు కావలసి వుంటుందని అంచనా వేయబడింది. అందు చేత 40 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయగల సమగ్రమైన కర్మాగారాన్ని కొత్తగా స్థాపించవలసి వుంటుందని ఈ మండలి సూచించింది.

భవిష్యత్తులో ఉక్కు అవసరాలపై ఈ మండలి ఇప్పుడు తెలిపిన అంచనాలు, లోగడ తెలిపిన అంచనాల కంటే తక్కువే.

భారత ఆర్థిక వ్యవస్థలో మాంద్య స్థితి ఏర్పడినందున ఏ ఇతర సరకు కంటే ఉక్కు వాడకం తగ్గి పోయింది. 1964—65 లో దేశంలో ఉక్కు వాడకం స్థాయి 56 లక్షల టన్నులు ఉండగా, అది 1967—68 నాటికి 41 లక్షల టన్నులకు తగ్గిపోయినదని ఈ పరిస్థితి దృష్ట్యా ఉక్కు అవసరాల అంచనాలను కూడా తగ్గించడం జరిగిందని పేర్కొనబడింది.

ఉక్కు రంగంలో ప్రభుత్వ వైఖరిపై తాతా విమర్శ

బొంబాయి, నవంబరు 11. తమ కంపెనీ అయిన టిస్కోషెడ్ పూర్ ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తిని 40 నుండి 50 లక్షల టన్నుల మేరకు పెంచడం విషయమైనందున దిగుమతి చేసుకున్న ఉక్కు ద్వారా మనదేశం సుమారు వెయ్యి కోట్లరూపాయల విదేశమారక ద్రవ్యాన్ని నష్టపోయిందని తాతా ఇనుము ఉక్కు కంపెనీ చైర్మెన్ శ్రీ జె. ఆర్. డి. తాతా, తమ కంపెనీ వార్షికోత్సవ సందర్భంలో వ్రాసిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు.

ఈ పరిస్థితి రావడానికి ప్రభుత్వం విధించిన దూరదృష్టి లేని ఆంక్షలే కారణమని ఆయన విమర్శించారు.

గత 60 ఏళ్ళలోను తమ కంపెనీగర్వించదగిన పురోగతి సాధించినదని, చాలా కాలం వరకు దేశంలో ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా వుంటూ వచ్చినదని, ప్రస్తుతం సాలుకు 20 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి చేస్తున్నదని కాని ఈ కర్మాగారం 40 నుండి 50 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి చేయగల శక్తి కలిగివున్నదని, కాని ఇందుకు ప్రభుత్వం అనుమతించడం లేదని ఆయన తెలిపారు.

ఆధునిక బియ్యం మిల్లుల ఇంజనీర్లు

శిక్షణ తరగతులు నిర్వహణ

న్యూఢిల్లీ, నవంబరు 11— దేశంలో ఆధునికమైన బియ్యం మిల్లులు అనేకం నెలకొల్పబడగలవని నేడు వెలువడిన అధికారప్రకటనవల్ల తెలియవచ్చింది.

దేశంలోని బియ్యం మిల్లులను ఆధునికపద్ధతులలో అభివృద్ధి చేయడానికిగాను తొలి చర్యగా భారత ప్రభుత్వం ఏడు కొత్తరకం మిల్లులను నెలకొల్పింది. అందులో ఆరు సహకార రంగంలోను, ఒకటి ప్రభుత్వరంగాను వున్నాయి.

ఇలా నెలకొల్పుతున్న కొత్తరకం బియ్యం మిల్లులు సజావుగానికి అవసరమైన శిక్షణ పొందిన ఇంజనీర్ల కొరతను తీర్చడానికిగాను, స్వల్పకాల శిక్షణ తరగతులను ఖరగ్ పూర్‌లోని టెక్నాలజీ సంస్థవారు కేంద్ర ఆహారశాఖ, పౌర సరఫరాల సహకారంతో నిర్వహిస్తారు.

ఈ శిక్షణ కాలం 90 రోజులు. 1968—69 లో రెండుదఫాలు నిర్వహించి నిర్వహిస్తారు. ఒకటి నవంబరు 1 నుండి మరి ఆఖరువారు, రెండవది ఫిబ్రవరి 1నుండి నెలాఖరు వరకు. (పరిదఫా కనీసం 30మంది ఇంజనీర్లకు శిక్షణ ఇస్తారు.

అమెరికాలో భూకంపం

న్యూఢిల్లీ, నవంబరు 11: అమెరికాలోని కెన్టుకీ ప్రాంతాలలోని ప్రభావ ప్రకంపనాలు సంభవించినట్లు ఇ. ఇ. సి. వెల్లడించింది.

పశ్చిమ పాకిస్తాన్‌లో

కరాచీ, నవంబరు 11: క్వెట్టాకు 640 కిలోమీటర్ల దక్షిణంగా పశ్చిమ పాకిస్తాన్‌లోని మెక్రాన్‌కోస్ట్‌లో తీవ్రమైన భూకంపం సంభవించినట్టు క్వెట్టా భూప్రకంపనాల పరిశోధనాలయంలో రికార్డు అయింది.

భారత పారిశ్రామికులకు లైబీరియా ఆహ్వానం

ఆర్థిక. వాణిజ్య రంగాలలో ఉభయ దేశాల సహకారం : టాల్బర్ట్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 11: తమ దేశంలోని వారితో కలిసి పరిశ్రమలను నెలకొల్పదానికి తమ దేశం రావలసినదిగా భారత పారిశ్రామిక సత్తలను లైబీరియా ఉపాధ్యక్షుడు శ్రీ విలియం ఆర్. టాల్బర్ట్ ఆహ్వానించారు.

తమ గౌరవార్థం గత రాత్రి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఇచ్చిన విందులో శ్రీ టాల్బర్ట్ మాట్లాడుతూ, భారత, లైబీరియా దేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య రంగాలలో అత్యధిక సహకారం అవసరమన్నారు. ఈ సందర్భంగా ఆయన పారిశ్రామికవేత్తలకు తమ దేశం యిచ్చే ప్రోత్సాహాల జాబితాను పేర్కొన్నారు. అధ్యక్షుడు టబ్‌మన్ తాము వ్రాసిన 'నవలైబీరియా' పుస్తకంలో యీ విధానాన్ని వివరించారు. తమ దేశంలో పరిశ్రమల స్థాపనకు అందరినీ ఆహ్వానించే విధానాన్ని అమలు చేస్తున్నట్లు దీనిలో ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యం, సాంఘిక సమానత్వం సూత్రాలను గురించి, భారత రాజ్యాంగంలోని లౌకిక విధానాన్ని గురించి టాల్బర్ట్ ప్రస్తావించారు. ఉభయ దేశాల ప్రజలకు యీ సిద్ధాంతాల పట్ల విశ్వాసం ఉన్నదన్నారు.

అనంతరం ఆయన ఆసియా, ఆఫ్రికా ఖండాలలో యీ ప్రాథమిక హక్కులను పొందని ప్రజలను గురించి టాల్బర్ట్ పేర్కొన్నారు.

భారత, లైబీరియా దేశాలకు శాంతియుత సహజీవనంలో విశ్వాసం ఉన్నదన్నారు. సమితిలో భారత కార్యకలాపాలు యీ విషయాన్ని స్పష్టంగా ఋజువుచేసిందంటూ కొరియా సమస్యపై జరిగిన వివాదాస్పద చర్చలో భారత దేశం వహించిన పాత్రను పేర్కొన్నారు.

అవిభాజ్య కొరియా ఏర్పాటు చేయాలని కోరుతూ సమితిలో తీర్మానాన్ని మొట్టమొదట భారత దేశం ప్రతిపాదించిందంటూ, విభజనవల్ల వచ్చే అనర్థాలు భారత దేశానికి బాగా తెలుసునని, యిలాంటి సమస్యను భారత దేశం ఎదుర్కొన్నదని అన్నారు.

ప్రపంచ శాంతి లక్ష్యానికి, వివిధ దేశాల స్వాతంత్ర్యానికీ, జాతి సమత్వానికీ, సామ్రాజ్య వలసవాదాల నిర్మూలనకు భారతదేశం అనుసరించిన విధానాలను ఆయన ప్రస్తావించారు.

ఉభయ దేశాల సంబంధాలు అత్యంత స్నేహపూర్వకంగా ఉన్నాయనీ, పరస్పర పార్వభౌమాధికారం గురించిన నీటికి ప్రతిపాదిక అనీ అన్నారు.

ఉభయ దేశాలు ఒకే విధమైన సమస్యలను—అజ్ఞానం, దారిద్ర్యం, వ్యాధులు—ఎదుర్కొంటున్నవంటూ మన ప్రజల జీవితాలను అర్థవంతంగాను స్వేచ్ఛావంతంగాను చేయడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు.

భారతదేశ స్వాతంత్ర్య సాధనకు గాంధీ మహాత్ముడు కనుగొన్న "విప్లవాత్మక విధానం" అనేక దేశాలకు మార్గదర్శకమైనదంటూ, ఆసియా, ఆఫ్రికాలలోని పలు దేశాలు యీ విధానాన్ని అనుసరిస్తున్నాయనారు.

భారతదేశ స్వాతంత్ర్య సాధనకు గాంధీ మహాత్ముడు కనుగొన్న "విప్లవాత్మక విధానం" అనేక దేశాలకు మార్గదర్శకమైనదంటూ, ఆసియా, ఆఫ్రికాలలోని పలు దేశాలు యీ విధానాన్ని అనుసరిస్తున్నాయనారు.

డాక్టర్ టాల్బర్ట్

మహాత్మాగాంధీ సమాధిపై పుష్పగుచ్ఛం సమర్పణ

న్యూఢిల్లీ, నవంబరు 11 : లైబీరియా ఉపాధ్యక్షులు డాక్టర్ విలియం ఆర్. టాల్బర్ట్ ఇక్కడకు వచ్చిన సెంటనే, రాజఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీ సమాధిపై పుష్పగుచ్ఛం సమర్పించారు.

ఆ తర్వాత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వీరు నుండ్రి కలుసుకున్నారు.

వార్సా, నవంబరు 11: సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్ ప్రత్యేక రైలులో నిన్న ఇక్కడకు వచ్చారు.

నేడు ప్రారంభమయ్యే పోలెండ్ కమ్యూనిస్టు పార్టీ మహా సభలో పాల్గొనే రష్యా ప్రతినిధి వర్గానికి ఆయన నాయకత్వం వహిస్తారు.

ఇళ్లు కోల్పోయిన జలరులపునరావాసం

శ్రీకాకుళం జిల్లాలో తుఫాన్ తాకిడి పరిస్థితిపై మంత్రి తిమ్మారెడ్డి వివరణ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, నవంబరు. 11 : తుఫాన్ తాకిడికి గురయిన ప్రాంతాలలో పర్యటించడానికి ముఖ్యమంత్రి పంపిన వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న ఇక్కడకు వచ్చారు.

తుఫాన్‌వల్ల నష్టపోయిన లక్షలాది జాలరులకు, తదితరులకు పునరావాసం కల్పించవలసి ఉందని మంత్రి అన్నారు. తాను పర్యటనలో అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకుంటానని, పెద్ద పెద్ద నిర్ణయాలు ముఖ్యమంత్రి తీసుకుంటారని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. నిన్న సాయంత్రం శ్రీ తిమ్మారెడ్డి శ్రీకాకుళంలో బయలుదేరి వెళ్లారు. క్షామ నివారణ కమిషనర్ శ్రీ ఆర్. విఠలరావు మంత్రి వెంట వెళ్లారు.

రెవిన్యూమంత్రి శ్రీ వి. ఇ. రాజు నిన్న ఇక్కడకు వచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలు దుష్ప్రభావం చూపిన ప్రాంతం పరిస్థితిని పరిశీలించడానికి రెవిన్యూశాఖ ఇన్స్పెక్టర్ శ్రీ వి. ఇ. రాజు వచ్చారు.

ఉత్తరాంధ్ర నిన్నటి తుఫాన్ తాకిడికి ఎక్కువగా గురయింది. ఇక్కడ ఇప్పటికి 11 మంది మృతి చెందారు. తుఫాన్ బాధకు గురయిన అయిదువేల కుటుంబాల వారికి అయిదు రోజులు అన్నదానం చేయడం జరిగింది. ఆహార సదార్థాలు సమకూర్చడం కోసం 75 వేల మంది కూర్చారు. 1982 గొర్రెలు, మేకలు మరణించాయి. 18137 ఇళ్లు కూలడం గాని, దెబ్బతినడం గాని జరిగింది. 19238 ఎకరాలలో వరి పైరు దెబ్బతింది. 13588 ఎకరాలలో కొబ్బరి తోటలు నష్టపోయినాయి. 335684 చెట్లు కూలిపోయాయి. 28057ఎకరాలలో జీడితోటలు, 422 ఎకరాలలోని మామిడి తోటలు దెబ్బతిన్నాయి.

పి. డబ్ల్యు. డి. వారివి 176, సమితివారి 596 ఇరిగేషను పనులు దెబ్బతిన్నాయి. ఆర్. అండ్ బి. వి అరు — మితివి 68 భవనాలు దెబ్బతిన్నాయి. జిల్లా పరిషత్ పాఠశాల భవనాలు ఎనిమిది. ప్రాథమిక పాఠశాల భవనాలు 133, ఉన్నత పాఠశాల భవనాలు ఎనిమిది నష్టపోయాయి. 274 సరాలలో ఇనుపమేటలు వేశాయి.

కొబ్బరి చెట్లకు తిరిగి పాలుపడడానికి ఎకరానికి అయిదు వందల రూపాయల పెట్టుబడి అవసరమవుతున్నారు. ఈ సొమ్ము కింద దాదాపు 65 లక్షల రూపాయలు కావలసి ఉంటుంది. ఇళ్ళు, దెబ్బతిన్న వారు బట్టాక్కరు రెండు వందల రూపాయలు ఎదురుతున్నారు. దాని కంటే 36 లక్షలు కావలసి ఉంటుంది అని కలెక్టర్ శ్రీ వి. ఆర్. వి. శాస్త్రి అన్నారు.

న్యూఢిల్లీ, నవంబరు 11 : పశ్చిమబెంగాల్‌లోను, పంజాబ్‌లోను జరిగిన మధ్యంతర ఎన్నికలలో ప్రజాసోషలిస్టుపార్టీ వారు, ఇతర పార్టీలతో పోలిస్తే యున్నతోడే ప్రాంతులలో మేలు చేయడం. అలాగే పంజాబ్‌లో ఎలక్షన్లలో మధ్యబాటులో నిలవగలిగారు.

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం కూడా రాబోయే పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేయడం అంతరం ఈ నిర్ణయం తీసుకుంటోంది.

ఆంధ్రాయూనివర్సిటీ :

సెకండ్ ఎం. బి. బి. ఎస్. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 11 1968 అక్టోబరులో జరిగిన సెకండ్ ఎం. బి. బి. ఎస్. (పార్టు I పార్టు II) పరీక్షా ఫలితాలు —

పార్ట్ I

1060 61 62 63 64 65 66 67 68 69 70 71 72 76 77 78 79 81 84 85 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 100 01 02 03 06 07 08 09 10 11 11ఎ 12 13 13ఎ 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 40 41 42 43 45 46 47 49 50 51 53 54 55 56 57 58 59 60 61 62 303 05 06 07 08 11 12 13 14 15 16 17 18 20 21 23 25 26 28 29 30 34 35 36 38 39 40 41 42 43 45 46 47 48 50 51 52 53 54 57 58 59 60 61 63 65 67 68 69 70 71 72 73 74 76 78 79 80 81 82 83 84 88 89 90 91 92 93 96 97 400 01 02 03 05 06 08 09 10 11 13 16 19 20 23 25 27 29 31 32 511 53 54 56 57 58 59 60 61 62 65 66 67 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 83 85 87 88 89 90 91 92 94 95 96 98 99 600 01 03 04 05 06 07 08 09 10 11 12 13 15 16 17 18 19 21 22 23 24 25 27 28 29 30 31 33 34 35 36 37 38 39 40.

పార్ట్ II

ఫస్ట్‌క్లాస్ — 1174 94 213 505 653 63 73.

సెకండ్‌క్లాస్ — 1169 70 71 73 75 76 77 80 83 84 85 86 88 89 90 91 92 96 98 201 05 06 07 08 10 11 12 16 19 20 21 22 25 26 27 28 29 34 35 36 41 42 43 44 45 46 47 48 49 50 51 53 54 55 56 434 35 36 37 38 39 41 42 43 47 50 52 53 54 58 59 60 61 62 63 65 66 67 68 70 71 73 81 82 83 84 86 90 93 95 99 508 642 43 47 48 50 51 55 56 57 58 60 61 64 65 66 68 69 70 71 74 75 77 78 80 81 82 83 84 85 86 92 94 95 96 98 700 01 03 04 05 06 07 09 12 13 15 16 18 19 20 22 23 24 25 26 27 28 29 30 31 32 33.

పాత్రస్ మెడిసిన్ — 1162 66 72 78 79 81 82 87 97 200 03 04 15 18 23 30 31 33 39 40 96 97 98 99 300 01 02 425 33 40 55 57 64 69 75 76 77 78 79 80 87 88 89 91 94 97 503 06 09 10 12 14 15 16 638 39 45 46 46ఎ 54 62 67 72 76 79 87 88 90 91 710 14 17 21 36.

సైకాలజీ అండ్ బాక్టీరియాలజీ — 1161 67 214 32 37 38 52 58 60 61 62 63 64 66 68 69 73 74 75 76 77 78 79 81 82 83 84 86 87 88 89 90 91 92 496 501 19 20 22 24 26 28 30 31 32 33 34 35 38 39 40 41 42 43 44 46 47 49 50 51 52 644 89 93 97 737 38 38—ఎ 39 40 41 42 43 44 45 46 47 48 49 50 52—ఎ 53 56 58 59 60 60—ఎ 61 62 63 64 65.

ఈ దిగువ నెంబర్లు ఫలితాలు తరువాత ప్రకటింపబడును:

1080 1082 1105.

కట్టడ కార్మికులకు ప్రత్యేక శాసనం

న్యూఢిల్లీ, నవంబరు 11 : దేశం మొత్తంమీద నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనే కార్మికుల పరిస్థితులను మెరుగు పరచడానికిగాను శాసనం చేయాలని జాతీయ కార్మిక సంఘానికి చెందిన ఉపసంఘం సూచించింది.

ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ సంగారెడ్డి టూల్పూర్ నాయకత్వాన, 9 మంది సభ్యులతోకూడిన ఈ ఉపసంఘం ఈ సూచనలు చేసింది.

1961 జనాభా లెక్కల ప్రకారం 20 లక్షలమంది నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. అందులో 240 వేలమంది మహిళలు. వీరికి కనీస వేతనాల చట్టం పరిధిలో వర్తించడంలేదు.

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యం పై పూర్తి ట్యూషన్ ఇవ్వబడును. వైద్యం చేయుటకును, పరీక్షలకు వారి 'B' రిజిస్ట్రేషన్‌కు పంపిచేందుకు పంపిద్దు లకుటకును యిది మెక్కువగా ఉపయోగపడ్డవి. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్ కొరకు ఈ దిగువ యడ్రెసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీస్, 6, స్ప్రింగర్ స్ట్రీట్, మద్రాసు-1.

తెల్లవెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేశ్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లగా మారి, అటుపైన నల్ల వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపువృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర: రు 10.

Western India Co. (S N.) P. O. Katri Sarai (Gaya)

దక్షిణ మధ్య రైల్వే

15—11—1966 తేది నుండి నం. 463 నర్సాపూర్—పిఠాపురం పాసింజర్ యొక్క వేళలు యీ క్రింది విధముగా మార్చబడును.

నర్సాపూర్	బయలుదేరుట	4—00
భీమవరం	చేరుట	5—40
	బయలుదేరుట	6—05
పిఠాపురం	చేరుట	7—35

ఫలితంగా అదే తేదీనుండి నెం. 495 గుంటూరు — నర్సాపూర్ పాసింజరు, నర్సాపూరు 2—10 గం. కు బయలు 1—55 గం.కు చేరును. వేళల పూర్తి వివరములకు స్టేషను మాస్టర్లను సంప్రదింపవలెను.

డిప్టీ కమర్షియల్ సూపరింటెండెంటు.

PUB 197/68 సికింద్రాబాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

నాగార్జునసాగర ప్రాజెక్టు - కుడికాలువ

టెండరు నోటీసు నెం. 5/68 69

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలుచేసిన టెండర్లు నాగార్జునసాగరు కాలువల సూపరింటెండింగు ఇంజనీరు వారిచే కాలెంపూడి, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునందు తేది 19—12—68 న సాయంత్రం 4 గం. వరకు తీసుకొనబడి అదేరోజున సాయంత్రం గం. 4—30 వి. లకు తెరవబడును.

పని నెం.	పని పేరు	యర్నెస్టు మనీ డిపాజిట్	ఒక టెండరు ఫారం ఖరీదు	కాలపరిమితి
		రూ. లు.	రూ. పై.	
1.	నాగార్జునసాగర్ కుడికాలువ మైలు 57/0 + 0 నుండి మైలు 57.4.186 వరకు త్రవ్వుట. (మిగిలిన పని)	6,250	15—30	9 నెలలు
2.	నాగార్జునసాగర్ కుడికాలువ మైలు 62.5.541 వద్ద సూపరు పాసేజి కట్టుట.	10,400	30—60	18 నెలలు
3.	నాగార్జునసాగర్ కుడికాలువ మైలు 63.6.568 వద్ద బ్రాంచ్ లిఫ్ట్ అండరు టన్నెలు కట్టుట.	11,250	30—60	18 నెలలు
4.	నాగార్జునసాగర్ కుడిక

తూర్పు నదీజలాల వ్యవహారం

మూడవపక్షం జోక్యం సహించం

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో ఉపప్రధాని మొరార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 11 : దేశం తూర్పుప్రాంతం నదీజలాల వివాదం విషయంలో మూడవపక్షం జోక్యాన్ని ప్రభుత్వం అనుమతించబోదని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న పార్టీసభ్యులకు హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది.

భారత్, పాకిస్తాన్ ఉభయదేశాలమధ్యవర్తుల ద్వారా యీ వివాదం పరిష్కారం జరగాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో వున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో యీ సమస్య చర్చకు వచ్చింది. సింధు నదీ జలాల విషయంలోవలెనే, బయటి వర్గాల జోక్యం వుండేట్టు చేయటానికి కొన్ని స్వార్థపరులైనవారు ప్రయత్నించవచ్చుననే భయాన్ని కొందరు సభ్యులు వ్యక్తంచేసినట్టు తెలుస్తున్నది. అమెరికాలో హార్వర్డ్ యూనివర్శిటీ యీ విషయంలో పోషిస్తున్న అధ్యయనం గురించి ప్రస్తావనలు చేయబడినవి.

హార్వర్డ్ యూనివర్శిటీలో యీసమస్యపై జరుగుతున్న అధ్యయనాల విషయమై వ్యక్తపరచబడిన భయసందేహాలను శ్రీ దేశాయ్ నివారించేటానికి ప్రయత్నించారు.

———:o:———

తంతి, తపాలా సర్వీసులు మెరుగు పరచేందుకు కృషి

మంత్రి రామ్‌సుభాగ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 11: తంతి, తపాలా శాఖ ఉద్యోగులు ఏదో తమ పని తాము పూర్తి చేయాలన్న భావంతో కాక, వినియోగదారులను ఆకట్టుకునే విధంగా వ్యవహరించాలని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖా మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ నిన్న రాత్రి విజ్ఞప్తి చేశారు.

తంతి, తపాలా శాఖ వారోత్సవాల సందర్భంగా ఆయన ఆకాశవాణిలో ప్రసంగిస్తూ, ఈ శాఖ సర్వీసులు మెరుగు పరచేందుకు ప్రజలనుంచి సూచనలను కోరారు. వీటికి తాను ఎంతో విలువ ఇవ్వగలనని ఆయన చెప్పారు.

టెలిఫోన్ సర్వీసులలో నిర్వహణ సామర్థ్యం మెరుగు పరచడానికి ఉద్యోగుల సర్వీసు స్థితిగతులు మెరుగు పరచడంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతున్నదని డాక్టర్‌సింగ్ అన్నారు.

టెలిఫోన్ సర్వీసులు ఆధునికమైనవిగా రూపొందించేందుకు తాజా సాంకేతిక సాధనాలను వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

దూర ప్రాంతాలకు కమ్యూనికేషన్స్‌కు గాను కో ఎక్సిల్ కేబిల్స్, మైక్రోవేవ్ సంబంధాలు, కొత్తరకం టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు వెంకొల్పుతున్నారని, త్వరలో ఉపగ్రహ ప్రసార సౌకర్యాలు కూడా భారత్‌కు ఏర్పడగలవని ఆయన చెప్పారు.

అయితే సాంకేతికంగా మెరుగుదల జరిగినంత మాత్రాన చాలదని, అదే పరిమాణంలో అంగబలం కూడా అవసరమని, అందువల్ల సిబ్బంది సర్వీసు స్థితిగతులు మెరుగుపరచే విషయంలో అధిక శ్రద్ధ చూపడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. అయితే వెంటనే ప్రగతి సాధించే విషయంలో ఆర్థిక సంబంధమైన అంశాలు అవరోధంగా వున్నవన్నారు.

తంతి తపాలా సిబ్బంది ఇటీవల జరిపిన ఆందోళనను గురించి ఆయన ప్రస్తావిస్తూ, కొంతమంది ఉద్యోగులలో క్రమశిక్షణా రాహిత్యం కారణంగా ప్రజలకు ఎంతో ఇబ్బంది కలిగిందని అన్నారు. అయితే చాలా రోజులు ఇబ్బంది కలిగినా అత్యవసరమైన తంతితపాలా సర్వీసులు కొనసాగడం ముదావహమన్నారు.

———:o:———

చమురు గింజల ఎగుమతి అభివృద్ధి

కేంద్ర నిర్ణయంపట్ల పర్తక ప్రముఖుల హర్షం

మద్రాసు, నవంబరు 11: చమురుగింజలు, తెలకపిండి, శాకసూనెలకు ఎగుమతి అభివృద్ధి పండజేసి వెంకొల్పాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిన్న ఇక్కడ మద్రాసు హూనెలగింజల వర్తక, పారిశ్రామిక సదస్సులో హర్షం ప్రకటించడం జరిగింది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ మద్దిసుబ్రహ్మణ్యం ప్రారంభోపన్యాసం చేస్తూ 1965లో కేంద్రప్రభుత్వ సంఘం నూనె మిల్లుల పరిశ్రమ నిర్వహణకు చేసిన ఉపయోగకరమైన సిఫార్సులను అమలు పర్చాలని కోరారు.

నూనెలు, గింజలపై మాండలిక నిర్బంధాలు కృత్రిమమైన కొరతను సృష్టిస్తున్నవని, వాటిని తొలగించాలని కూడా ఆయన కోరారు. (యు. ఎన్. ఐ.)

రష్యా అమెరికా యుద్ధ నౌకల ఘర్షణ ప్రమాదం

టిటో వివరణ

పారిస్, నవంబరు 11 : మధ్యధరా సముద్రంలో ఏదో ఒక రోజున అమెరికా, సోవియెట్ యూనియన్ యుద్ధ నౌకలు తలపడవచ్చునని తాను భయపడుతున్నానని యుగోస్లావియా అధ్యక్షుడు టిటో పేర్కొన్నారు.

ఆయన పారిస్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇలా పేర్కొన్నారు:

"మధ్యధరా సముద్రంలో అమెరికన్ నౌకాదళం వుంచబడిన చాలా సంవత్సరాల తర్వాత సోవియెట్ యూనియన్ యుద్ధ నౌకలు వెళ్లడంలో, ఇది అరబ్ దేశాలకు సహాయ చర్యగా మేము భావించాము. ఇప్పుడు ఆ ప్రాంతంలో రష్యా యుద్ధ నౌకల పరిమాణం కూడా పెరగడంలో అక్కడ అమెరికన్ నౌకలతో ఘర్షణ జరిగే ప్రమాదం ఏర్పడినది."

సోవియెట్ యూనియన్‌తో తమ దేశం సంబంధాలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, చెకోస్లోవాకియాలో ఏర్పడిన పరిణామాల సందర్భంలో కూడా సోవియెట్ యూనియన్ తమపై దాడి చేస్తుందని యుగోస్లావియా భయపడలేదన్నారు. అయితే అల్లాంటి పరిస్థితులలో అవసరమైన జాగ్రత్త చర్యలను తాము తీసుకున్నామన్నారు.

సింహళ ప్రధాని భారత పర్యటన

న్యూఢిల్లీ, నవంబరు 11: సింహళప్రధాన మంత్రి శ్రీ డడ్లీ సేనానాయకే భారత ప్రభుత్వం ఆహ్వానాన్ని పురస్కరించుకొని నవంబర్ 27వ తేదీ నుంచి డిశంబర్ నాల్గవ తేదీ వరకు భారతదేశంలో అధికార పూర్వకంగా పర్యటించగలరని నిన్న ఇక్కడ ప్రకటించారు. (యు. ఎన్. ఐ.)

ఖాదీ కమీషన్ కార్యక్రమాలు మరికొన్ని రాష్ట్రబోర్డు అధీనం

కమీషన్ అధ్యక్షుడు ధేబర్ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 11 : ఖాదీ గ్రామోద్యోగ కమీషన్ చేపట్టబోయే కార్యక్రమాలను రాష్ట్ర ఖాదీ బోర్డుకు అప్పగించే విషయం పరిశీలనలో ఉన్నదని కమీషన్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర ఖాదీ బోర్డు నిర్వహణను మెరుగు పరచిన బోర్డు అధ్యక్షుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తిని శ్రీ ధేబర్ అభినందించారు.

శుక్రవారంనాడు రాష్ట్ర ఖాదీ, గ్రామోద్యోగ కార్యక్రమాల అభివృద్ధి అధికారులు, సభలో ప్రసంగిస్తూ, ఈ అధికారులు, ఖాదీ, గ్రామీణ పరిశ్రమలకు స్తంభాలవంటి వారని ఆయన అభివర్ణించారు. ఆయన వారికి ఈ క్రింది కార్యక్రమాన్ని సూచించారు : గ్రామీణ ప్రాంతాలలో ఖాదీ, గ్రామోద్యోగ కార్యక్రమం గురించి హేతుబద్ధమైన అలోచనను, యాంత్రిక పరిశ్రమలు పెంపొందినప్పటికీ మనుష శక్తికిగల ప్రాముఖ్యంపై శ్రద్ధను కలిగించడం. దీనివల్ల గ్రామీణ కళాకారులలో ఆశాభావం కలుగుతుంది. అవసరమైన ముడిపదార్థాలు సవుకూర్చడానికి కనీసపు వేతనాలతో పనిచేయడానికి ఈ అధికారులు కృషిచేయాలి. దీనివల్ల గ్రామీణులలో భద్రతా భావం నెలకొంటుంది.

సరైన లెక్కలు లేకపోతే ఏ సంస్థ పనిచేయలేదు గనుక, వాటిని నిర్వహించడంలో ఈ అధికారులు సంస్థలకు తోడ్పడాలి. ఉత్పత్తి స్థాయిని కాపాడడానికి కొత్త పద్ధతులను ప్రవేశపెట్టాలి. సాంకేతిక రంగంలో రైతులందరూ సంతృప్తి చెందే పరిణామాలను దృష్టిలో ఉంచుకొని కొత్త పద్ధతుల పరిశోధన కొనసాగించాలి.

బోర్డు కార్యదర్శి శ్రీ పి. వి. రాజేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

క్షామ బాధితుల సహాయ కార్యక్రమం, గ్రామీణ జవుళి పరిశ్రమల స్థాపనలోసహా బోర్డు భవిష్య కార్యక్రమం గూర్చి శ్రీ [illegible] శ్రీ కాసు బ్రహ్మానంద [illegible] శ్రీ బి.వి. గురు [illegible] మంత్రులు, జిల్లాధికారులతో [illegible]

జాతీయ మహాసభ, పి. ఎస్. పి. ల విలీనావకాశం

న్యూఢిల్లీ, నవంబర్ 11: పరస్పరం సన్నిహిత సహకారాలతో పని చేయుటకు ఇప్పుడు ఒరుగుతున్న ప్రయత్నం విజయవంతం అయిన పక్షంలో, జమ్మూ—కాశ్మీర్ జాతీయ మహాసభ, ప్రజాసోషలిస్టు పార్టీలు రెండూ విలీనం కాగలవు.

పి. ఎస్. పి, జాతీయ కార్యవర్గ సమావేశానికి, జమ్మూ—కాశ్మీర్ జాతీయ మహాసభ అధ్యక్షులు శ్రీ షామ్‌లాల్ సరాఫ్, శ్రీ బక్షీ ఘులాం ఉభయులూ ప్రత్యేక ఆహ్వానంపై హాజరయినారు. రెండు పార్టీలకు సమానమైన ఆశయాలు కలవని పి. ఎస్. పి. కార్యవర్గం స్పష్టం చేసింది.

ప్రస్తుత సహకారం సక్రమంగా కొనసాగితే రెండు పార్టీలు విలీనం అయే విషయం పరిశీలింపబడుతుంది గనా అని ఒక విలేఖరి అడగ్గా, పి. ఎస్. పి. ప్రతినిధి అవునని అంగీకరించారు.

పి. ఎస్. పి. కార్యవర్గం మూడు రోజుల సమావేశం నిన్న ముగిసింది.

గుంటూరు పట్టణ కాంగ్రెస్ ఎన్నికలు

అధ్యక్షునిగా శ్రీ కొత్త వెంకటేశ్వర్లు ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 11: గుంటూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ కొత్త వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కార్యవర్గానికి ఆయన యీ క్రిందివారిని నియమించారు. ఉపాధ్యక్షుడు: షేక్ గౌస్ సాహెబ్, కార్యదర్శి: శ్రీ చాలోక నూర్య నారాయణ, సభ్యులు: శ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య, మద్ది సుదర్శనం, ఎస్. అంకిమ్మ నాయుడు, బి. వి. పున్నయ్యశాస్త్రి, తమ్మా రంగారెడ్డి, కె. సంవత్సుమార్‌అచార్య, బుచ్చి రామయ్య, శ్రీమతి ఎం. నూజ.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నవంబరు 2 న జమ్మూకాశ్మీర్‌లో పర్యటిస్తూ ఒక ట్యూబు బావిని చూశారు

ఆఫ్రికా దేశాలలో జాతి వివక్ష

త్వరలో తొలగిపోగలదని శ్రీ గిరి ఆశాభావం: డా॥ టాల్బర్ట్ గౌరవార్థం విందు

న్యూఢిల్లీ, నవంబరు 10: దక్షిణ ఆఫ్రికా, రొడీషియా, ఆఫ్రికాలోని పోర్చుగీసు ఆధిపత్యంలోని ప్రాంతాలలో ఇప్పుడున్న జాతి వివక్ష త్వరలో అంతం కాగలదనీ, వివక్షకు గురిచేయబడిన ప్రజలు విగతప్రవందంతో పాటుగా ప్రాథమిక హక్కులయిన సమానత్వం, స్వేచ్ఛలను అనుభవించగలరనీ ఉప రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న తమ ఆశాభావం వ్యక్తం చేశారు.

జాతి, వర్ణం తేడాలు ఆధారంగా మనిషికీ మనిషికీ మధ్య వివక్షత చూపబడే ప్రాంతాలు, సామ్రాజ్య తత్వం చెలామణిలో వున్న ప్రాంతాలు ఇంకా ఆఫ్రికాలోని కొన్ని భాగాలలో కొనసాగుతూ వుండటం చాల దురదృష్టకరమైన విషయం. ఈ వివక్షకు వ్యతిరేకంగా, మహాత్మాగాంధి యావజ్జీవితం పోరాటం సాగించారు. ఇప్పటికీ అట్టి వివక్షకు గురిఅయిన ప్రాంతాలు వుండటం శోచనీయం, అని ఉపరాష్ట్రపతి, ప్రస్తుతం భారత పర్యటన జరుపుతున్న లైబీరియా ఉపాధ్యక్షులు డాక్టర్ విలియమ్ ఆర్. టాల్‌బర్ట్ గౌరవార్థం తాము జరిపిన విందు సందర్భంగా మాట్లాడుతూ పేర్కొన్నారు.

భారత్, లైబీరియా రెండు దేశాలలోను, వివిధ జాతులు, మతాలు భాషలకు చెందిన ప్రజలు వుంటున్నారు "అయినా వివిధత్వంలో ఏకత్వం మన రెండు దేశాలలో వున్నది. విజాతిధర్మం, శాంతియుత సహజీవనం, ఇతర దేశాల సార్వభౌమాధికారం ప్రాదేశిక సమగ్రతలపట్ల గౌరవం అనే సమాన ఆశయాలు మన రెండు దేశాలకు వున్నవి అని ఉపరాష్ట్రపతి వివరించారు.

ప్రపంచంతో ఉద్రిక్తత, కల్లోలాలకు సహనభావం పరస్పర గౌరవ భావాంతో వ్యవహరించటంలోనే పరిష్కారమార్గం ఇమిడి వున్నది అన్నారు ఉపరాష్ట్రపతి.

ప్రాగ్‌లో దాడి

ప్రాగ్, నవంబరు 11: చెకోస్లోవాకియా రాజధానీ నగరంలో నిన్న ఇదయం ముష్టియుద్ధాలు, దొమ్మీలు జరిగాయి.

పాత పంథా కమ్యూనిస్టులు ఇరవై చెకోస్లోవాక్—రష్యా మైత్రీ సభలో పాల్గొని వస్తున్న రష్యాసైనికులను ప్రాగ్ పౌరులు బేసీలు కొట్టారు.

నిన్న వెల్లువెత్తిజరిగిన సైనికుల సమావేశానికి రష్యా సైనికులలో సుమారు 2000మంది హాజరైనారు. అలెగ్జాండర్ డ్యూబెక్ నాయకత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలో ఒక విభాగాన్ని నిర్వహించడానికి కృషి చేస్తున్న పాతపంథా కమ్యూనిస్టులు మునుగుగా ఉపయోగించుకొంటున్న చెక్—రష్యా మైత్రీ సంఘం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

సమావేశంలో పాల్గొన్నవారు బయటకు రాగానే అక్కడ వేచివున్న జనం అపహాస్యం ఎగతాళి చేయడం ప్రారంభించారు. దీనితో ముష్టియుద్ధాలు ప్రారంభమయినాయి. కొందరు తమ చేతుల్లోని గొడుగులుపెట్టి ఎదుటివారిని కొట్టడం కన్పించింది. కొంత మందికి స్వల్పంగా గాయాలు తగలడం విలేఖరులు చూశారు.

సమావేశం పోలు బయటవున్న ఒక స్త్రీ ప్రాగ్ ఆర్టు పాటశాల మాజీ డైరెక్టర్ ఫామిరా బయటకు రాగానే తన గొడుగుతో గట్టిగా కొట్టింది.

50 మందికి పైగా వున్న రష్యా సైనికులు హోటలునుంచి బయటకు రావడంతో ప్రాగ్ పౌరుల ప్రదర్శన తారాస్థాయికి చేరుకొన్నది. రష్యన్లు ఆదరా బాదరా బస్సుల్లో ఎక్కుతుంటే, చెకోస్లవాకియన్లు లేవిడిలు కొట్టారు.

యిద్దరు స్త్రీలతోకలసివున్న ఒక రష్యన్ అధికారిని జనం చుట్టుముట్టి యూనిఫారం లాగి పారవేశారు. ఆ అధికారి సందుల్లోంచి పారిపోవడం కన్పించింది. (యు. ఎన్. ఐ.)

———:o:———

అయూబ్ ఖాన్‌కు భారత రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబర్ 11: పెషావర్‌లో జరిగిన దారుణమైన కాల్పుల సంఘటననుంచి పాకిస్తాన్ అధ్యక్షుడు భగవంతుని దయవల్ల తప్పించుకొన్నందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, ప్రధాని ఇందిరా గాంధి గార్లు నిన్న శ్రీ అయూబ్‌ఖాన్‌కు సందేశాలు పంపించారు.

రాష్ట్రపతి తన సందేశంలో యిలా అన్నారు : "పిస్తోలు ప్రయత్నం జరిగిందన్న వార్త మాకు ఎంతో దిగ్భ్రమను, వివాదాన్ని కల్గించింది. ఇలాంటి దారుణమైన హింసాయుత చర్యను మేము హృదయపూర్వకంగా ఖండిస్తున్నాము. భౌతికంగా మీకు ఎలాంటి హాని జరగకుండా కాపాడినందుకు భగవంతునికి ఋణపడి వున్నాము.

ప్రధాని తన సందేశంలో "దారుణమైన వాడినుంచి భగవంతుని కృపవల్ల తప్పించుకున్నట్లు వచ్చిన వార్త విని మాకు ఎంతో ఉపశమనం కలిగింది. మీరు మరిన్ని సంవత్సరాలపాటు మీ దేశానికి సేవ చేయాలని కోరుతూ మా శుభాకాంక్షలను అందజేస్తున్నాము" అని పేర్కొన్నారు. (యు. ఎన్. ఐ.)

చెరకుధర నిర్ణయంలో తలయెత్తిన సంక్షోభం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జోక్యానికి రైతుల విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 11 : చెరకు ధర విషయంలో తలఎత్తిన సంక్షోభంలో జోక్యం చేసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదారుల సంఘం నిన్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

సంఘం ప్రతినిధి బృందం నిజాబాదులో మాట్లాడుతూ మిల్లులవారు టన్ను చెరకుకు 100 రూపాయల చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా 80 కంటే ఎక్కువ చెల్లింపడానికి మిల్లులవారు నిరాకరించారని అన్నారు. ఈ సంక్షోభం కొనసాగినట్లయితే వేలాది రైతులు దెబ్బతినగలరని, దానితో రాష్ట్రంలో చక్కెర కొరత ఏర్పడే ప్రమాదం సంభవించగలదని చెప్పారు.

సహకార ఉద్యమాన్ని బలపరచండి

శ్రీ తోటరామస్వామి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11: పంచాయితీ రాజ్య శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి నిన్న సాయంత్రం సహకార సప్తాహం ఉత్సవాలను ముగిస్తూ ప్రజలు సహకార సంఘాలలో సభ్యులుగా చేరి సహకార ఉద్యమాన్ని బలపరచాలని, రైతులుకూడా ఈ ఉద్యమాన్ని తమ లాభానికి వినియోగించుకోవాలని ఉద్బోధించారు.

శ్రీ రామస్వామి పంటమీద రైతులకు అప్పు ఇవ్వాలని, అలాగే వచ్చిన రైతు దానిని చెల్లిస్తాడని, కుటుంబానికి ఒక సభ్యుడయినా సహకార సంఘంలో చేరాలని అతడు అప్పుకు అర్హుడా కాదా అనే దృష్టికాక ప్రయోజనాన్ని ఉద్దేశించి అప్పులు ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టడం ఉద్యమానికి సంఘానికి శ్రేయస్కరమని ఆయన అన్నారు.

ఇజ్రేల్, సిరియా కాల్పులు

డమాస్కస్, నవంబరు 11 : ఇజ్రాయెల్—సిరియా యుద్ధవిరమణ రేఖవద్ద నిన్న కాల్పులు జరిగినవని సిరియా సైనిక ప్రతినిధి ఒకరు ఇక్కడ పేర్కొన్నారు.

శత్రు దళాలు లేలికరకం మరతుపాకులతో రగ్గాన్ పంతెన ప్రాంతంలో సిరియా అగ్రస్థావరాలపై కాల్పులు ప్రారంభించటంతో ఉదయం 9 గంటలకు (భారత్ కాలమాన ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటలకు) యీ సంఘటన ప్రారంభం అయినదని ఆయన చెప్పారు.

డేవిస్‌కప్ టెన్నిస్

డబుల్స్‌లో భారత్ ఓటమి

కాన్సాస్, (ఫ్యూర్టోరికో) నవంబర్ 11: నిన్నయిక్కడ అంతర్మండల డేవిస్‌కప్ ఫైనల్ పోటీలో అమెరికా భారత్‌పై 2—1 తేడాతో ఆధిక్యతలో వున్నది. బాబ్‌లాజ్, స్టాన్‌స్మిత్‌లు, రామనాథన్‌కృష్ణన్, జైదీప్ ముఖర్జీలను 6—2,6—3,6—2 తేడాతో వోడించారు.

మళయాళ భాష సాహిత్యాలు

దేవులపల్లి రామానుజరావుచే గ్రంథావిష్కరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10: "మళయాళ భాష—సాహిత్యాలు" అనే గ్రంథాన్ని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ఆవిష్కరించారు. దానిని శ్రీ జొన్నలగడ్డ వెంకటేశ్వరశాస్త్రి వ్రాసి ప్రచురించారు.

మళయాళం భాషను అధ్యయనం చేయడానికి కేరళ విశ్వవిద్యాలయానికి శ్రీ వెంకటేశ్వరశాస్త్రిని సాహిత్య అకాడమీవారు పంపారు. ఆయన అక్కడనుంచి తిరిగి వచ్చి ఆ గ్రంథాన్ని ప్రచురించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లింగ్విస్టిక్స్ శాఖలో ప్రస్తుతం శ్రీ శాస్త్రి రిసెర్చి చేస్తున్నారు.

ఆ గ్రంథంలో 20 అధ్యాయాలు ఉన్నాయి. మళయాళం భాషకు సంబంధించిన సమగ్ర చరిత్ర, భాషలోని ప్రత్యేకతలు కొన్ని అందులో ఉన్నాయి.

ఎమ్. బి. బి. ఎస్. మొదటి సంవత్సరం అడ్మిషన్‌లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 11: ఉస్మానియా వైద్య కళాశాల, గాంధి వైద్య కళాశాల యీ రెంటిలో 1968—69 సంవత్సరానికి ఇంటెగ్రేటెడ్ ఎమ్. బి. బి. ఎస్. కోర్సు మొదటి సంవత్సరంలో అడ్మిషనుల కోసం ఎన్నిక చేయబడిన విద్యార్థులు (అడ్మిషన్‌లు అవీవుంచబడిన విద్యార్థులు మినహా) నిర్ణీత మైన ఫీజు చెల్లించిన మీదట 1968 నవంబరు 11 వ తేదీనుంచి వారి అడ్మిషన్‌లు ప్రారంభం కాగలవని ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

రుసుం చెల్లించుటకు ఆఖరు తేదీ నవంబరు 18. విద్యార్థులు ఏ కళాశాలలో ప్రవేశం యివ్వబడింది రెండు కళాశాలల నోటీసు బోర్డులనుంచి తెలుసుకొనవచ్చును.

ఉస్మానియా బి. ఎస్. సి. (కొత్త) మూడవ సంవత్సర ప్రాక్టికల్ పరీక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 11 : 1968 నవంబరులో బి.ఎస్.సి. (కొత్త) మూడవ సంవత్సరం పరీక్షలకు హాజరయే అభ్యర్థులు వారివారి సబ్జెక్టులలో నవంబర్ 15 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి.

ప్రాక్టికల్ పరీక్షల టైమ్—టేబుల్ కోసం ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌నూగాని, డీన్ సూపరింటెండెంట్‌లనుగాని అభ్యర్థులు వెంటనే కలుసుకోవలసినదిగా ఉస్మానియా విశ్వవిద్యాలయంవారి ప్రకటన తెలియజేస్తున్నది.

తుఫాన్ వల్ల బందరు ప్రాంతంలో విశేష నష్టం

(స్వకీయ విలేఖరి)

బందరు, నవంబరు 11 : పట్టణంలో, తుఫాను తాకిడికి దెబ్బతిన్న ప్రాంతాలను మంత్రులు విలేకరులు గత రెండు దినాలుగా సందర్శించారు. సందర్శనంలో వారు, పెద్ద పెద్ద చెట్లు, ఎక్కడెక్కడా ఇండ్లు కూడా బాగా దెబ్బతిన్నాయి. అట్టిచోట్ల బందా నీటితో వున్న గోతులు మరి విడిపోయిన ఇండ్లసంఖ్యతో పాటు నిరాశ్రయులయిన వారు కూడా బాగా పెరుగుతున్నది. అధికారులు నిర్వహిస్తున్న అన్నదాన కేంద్రాలకు భోజనం కోరు వచ్చే జనాదాన సంఖ్య హెచ్చుతోంది.

మచిలీపట్టణం నుంచి పెడన వరకు ప్రధాన రహదారులు బాగా దెబ్బతిన్నవి. ఈ రుతుపవనాల్లో పెడనలోపలి రోడ్డులోనే నిండా తరు లక్షల రూపాయల నష్టం వుంటుందని అంటున్నారు. ఇప్పుడిప్పుడే నష్టపోయిన వర్తకులు, గ్రామంలో కూడా పిడుగుపడి గోడలు పడిపోవడంతో అనేక ఇళ్ళు యిండ్లు కూడా బాగా దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది.

మచిలీపట్టణంలో ఒక రైతు మిల్లు యీవత్సరం మామిడి లగుగల నీటిలో మునిగి వుంది. ఈ నీరు తగ్గక పోగా యింకా పై ప్రదేశం మునుగు కూడా లుటువైపు రావడంచేత పెద్ద నష్టానికి యిది గురి అయింది. మిల్లు కళ్ళములో ఆరబోసిన బియ్యం గింజలేకుండా కొట్టుకొనిపోయాయి. ఇదిగాక మిల్లులోని ధాన్యం, బియ్యం, నూనెలు, లక్షలు చిట్టు సంచులు నాలుగు లోతులపైగా నీటమునిగి వున్నాయి. మిల్లుకు సంబంధించిన యంత్రాలుకూడా యింకా నీటిలోమునిగే వున్నాయి.

———:o:———

జాన్సన్ నిక్సన్ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 11: వచ్చే జనవరిలో ప్రభుత్వాన్ని అప్పగించే విషయమై చర్చలు జరిపేందుకు నేను వైట్ హౌస్‌కు రావలసిందిగా అధ్యక్షుడు జాన్సన్ కొత్త అధ్యక్షుడయిన రిచర్డ్ నిక్సన్‌ను ఆహ్వానించినట్లు బి. బి. సి. నిన్న వెల్లడించింది.

చార్‌మినార్‌సిగరెట్లు లక్కీడ్రా

పుష్కరం ఎగ్జిబిషన్ స్టాలులో 10_11_68 తేదీన డ్రాలో గెలుపొందిన నెంబర్లు

మొదటి బహుమతి :
2421

రెండవ బహుమతి :
9213, 26906

మూడవ బహుమతి :
10812, 10438 2702, 23416, 8168

నాలుగవ బహుమతి
18213, 16290, 5729, 11487
17337 25165, 17306

ఐ రాం:— 30రోజుల లోపల బహుమతులు M/S K.V. వర్మరావుయండ్కో, పార్కోడ్ విజయవాడ—1 వారి నుండి పొందవలెను.

తలనొప్పియా?

అనాసిన్

నొప్పి నివారణకు అమోఘమైంది ఎందుకంటే అది 4 విధాలుగ పని చేస్తుంది

అనాసిన్‌లో ఔషధాలు డాక్టరు యొక్క ప్రిస్క్రిప్షను వలె ఒక అద్వితీయ రీతిగ కలిసి యున్నందున, అది చప్పున, 4-విధాల నివారణ నిస్తుంది.

1. అనాసిన్ తలనొప్పి బాధను పోగొట్టుతుంది—చప్పున
2. అనాసిన్ తలనొప్పికి మామూలు కారణమైన సరాల బిగువును సడలిస్తుంది.
3. అనాసిన్ సాధారణంగా తలనొప్పి వలన కలిగే అలసటను తీసివేస్తుంది.
4. అనాసిన్ ఉదాసీనతను పారదోలుతుంది—మీ ముఖానికి చిరునవ్వు మరల వస్తుంది.

అనాసిన్ జలుబులు, ఫ్లూ, పంటినొప్పి, ఒళ్ళు నొప్పులనుండి నివారణ నిస్తుంది.

అతి శీఘ్ర నివారణకు 2 అనాసిన్ తీసుకోండి

A-23

Regd. User: Geoffrey Manners & Co. Ltd.

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్ సం. కార్తీక బ. నవమి

1968 సం. నవంబరు 12 మంగళవారం మంగళ: నవమి రా. 1.46, పుష్యమి: సా. 5.8 వర్జ్యం: లేదు.

1968 సం. నవంబరు 13 బుధవారం బుధ: అష్టమి: రా. 2.49 ఆశ్లేష: సా. 6.56, వర్జ్యం: ఉ 6.54 మొదలు 8.37 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకరోజయి యొనరించిన
వరవర యుత్సవియము తన మనంబునకగు దా
నొందుటకు నవి సేయుకునికి
వరదాయకము వరమ ధర్మవిధముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృత్ సం. కార్తీక బ. నవమి
మంగళవారం

మధ్యప్రాచ్యం

—o:o—

మధ్యప్రాచ్యంలో పరిస్థితి తిరిగి అవ్యవస్థలో పడుతున్నది. గున్నార్ జారింగ్ దౌత్యం దాదాపు విఫలమైందనుకొని కొందరు అంటుంటే, ఇంకా విఫలంకాలేదు; ఊరికే కొంత ప్రతిష్టంభనలో పడింది అని కొందరు అంటున్నారు. ఈలోగా అరబ్ రిపబ్లిక్ ఇజ్రేల్‌కు హెచ్చరిక, ఇజ్రేల్‌కు రష్యా హెచ్చరిక, ఇట్లా ఒకరిని ఒకరు హెచ్చరించుకొనడంలో ప్రజ్ఞలు మాపించుకొంటున్నారు. ఈజిప్టు వారు కందకాలు మొదలైనవి త్రవ్వను కూడా త్రవ్వుతున్నారు. జారింగ్ దౌత్యం సఫలం కాకపోతే, ఈ మధ్యప్రాచ్యం సమస్యను నైతిక పద్ధతిలో పరిష్కరించుకోనదానికే అరబ్ రిపబ్లిక్ అభిలషిస్తున్నట్లు కైరో రేడియో ప్రకటిస్తూ ఉన్నది. ఇజ్రేల్‌కు అమెరికావారు సహాయం చెయ్యరాదని, ఇజ్రేల్‌ను అమెరికా సమర్థించరాదని గూడా అరబ్ రిపబ్లిక్ వారు భావిస్తున్నారు. ఇజ్రేల్ గనుక భద్రతామండలి ఆమోదించిన నవంబరు తీర్మానాన్ని ఆమోదిస్తే ఏని జరిగిపోతుందన్న అభిప్రాయంకూడా ఒకటి వ్యక్తం చెయ్యబడుతున్నది.

అంతేగాని ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసుకొనడానికి మార్గం ఏమిటి అని ఎవ్వరూ ఆలోచించడంలేదు. ఈ వ్యవహారంలో భద్రతా మండలి చాలా తీర్మానాలు చేసింది. ఆ తీర్మానాలలో ఎన్ని తీర్మానాలను ఎవరెవరు ఎంతగా ధర్మంగా పాటించాలన్నది గూడా ఇప్పుడు ప్రశ్నే అవుతున్నది. కాబట్టి ఈ వ్యవహారం తీర్మానాలతో పరిష్కారం కాదన్నది ఎప్పుడో తేలిపోయింది. ఎందుచేతనంటే ఈ తీర్మానాలు అటు ఇటు గూడా రాజకీయాలకోసం ఉపయోగించుకోనడమే తప్ప, అసలు సమస్యల పరిష్కారం కోసం ఎవరూ ప్రాతిపదికగా తీసుకొంటున్న ధోరణి ఈ సమస్యయొక్క చరిత్రలో ఇంతవరకు వ్యక్తం కాలేదు. ఇజ్రేల్‌ను ఏర్పాటుచేస్తూ ఐక్యరాజ్యసమితి ఏర్పాటుచేసిన తీర్మానాన్ని అరబ్ రాజ్యాలు ఆమోదించి ఉంటే, ఈ తగాదాకు ఎప్పుడో పరిష్కారమార్గంకుదిరి, ఇన్ని యుద్ధాలతో ఆ ప్రాంతం అస్తవ్యస్తం అవుతూ ఉండవలసిన అవసరం కలిగేదా అనేమో అనిపిస్తుంది. కాని ఈ సమస్యను గూర్చి ఇట్లా ఆలోచించేవారు లేరు. పైగా ఆ సంధ్ర ప్రాచ్యంలో ఉద్రేకాలను రెచ్చగొట్టి స్వప్రయోజనాలను సాధించుకొందామని అనుకునే రాజ్యాలు అధికం అవుతున్నాయి.

ఇజ్రేల్‌కు అమెరికా ఆయుధాలు సప్లయి చేస్తున్నది అంటే, అరబ్ రిపబ్లిక్‌కు రష్యా అతిలోకమైన సహాయాన్ని చేస్తున్నది. ఇప్పుడు ఒక సహాయం అగాలి అంటే, ఇంకో సహాయం గూడా అగాలి. పైగా ఈ రెండు సహాయాలలో ఒక సహాయం కొంత సంతోషంతో, కొంత చేయి బిగించుకొని జరుగుతూ ఉంటే, రెండవరకం సహాయానికి అటువంటిదేమీ కనిపించడం లేదు. దీనిమూలంగా మధ్యప్రాచ్యంలో పరిస్థితులు విషమరూపం ధరించి జారింగ్ దౌత్యాన్ని ఔచిత్యం లేని విధంగా మార్చివేస్తున్నాయి.

ఈ పరిస్థితిలో ఉన్న ప్రయోజనం అంతా ఇక్కడే ఉంది. ఇజ్రేల్ దురాక్రమణను అంతా ఖండిస్తూనే ఉన్నారు నిజంగా ఖండించవలసిందే. కాని ఆ దేశం మీద ఇంతవరకు మూడుసార్లు యుద్ధాలు సాగించి ఇంకా యుద్ధమే సాగిస్తామంటూ అవతలి రాజ్యాలు కూర్చుంటూ ఉన్న పరిస్థితిని ఎర్రుబాటు చేయడం ఎట్లాగుఅన్నది ఇప్పుడు ప్రధానంగా ఆలోచించవలసిన విషయం అవుతున్నది. ఒకప్పుడు సోవియట్ రష్యా కూడా ఈ పరిస్థితిని గురించి ఇదేవిధంగా ఆలోచించి ఉంది. ఇప్పుడు ఆ దేశం వైఖరిలో మార్పు రావడంతో, ఆ దేశానికి మధ్యధరాప్రాంతంలో ప్రాబల్యం సాధించుకోవాలన్న ఆసక్తి అధికం కావడంతో ఇచ్చట మధ్యప్రాచ్యం పరిస్థితులు విషమించి ఊరుకొంటున్నాయి. కాబట్టి ఈ మధ్యప్రాచ్య సమస్య ఇజ్రేల్—అరబ్ రాజ్యాలమధ్య వివాదాలతో మాత్రమే పరిమితమైలేదు. అది అస్థాయిని మించిఉంది. కాబట్టే ఇప్పటి పాతపద్ధతి పరిష్కారమార్గాలు కాక, కొత్తపద్ధతి పరిష్కారమార్గాలు అవసరం అవుతున్నాయి. ఆ ప్రత్యేకమార్గాలు అగ్రరాజ్యాలకు సంబంధించినది అయిఉండటం కూడా ఇప్పుడు గమనించవలసినది. కాబట్టి ఈ వ్యవహారంలో ఆ రాజ్యం, ఈ రాజ్యం ఏమోచేస్తున్నాయి అనిగాక, అగ్రరాజ్యాలవారు పూనుకొని, ఇజ్రేల్‌ను అరబ్ రాజ్యాలు గుర్తించే ప్రాతిపదికను, మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతి సాధనకు కృషి చేయటం ప్రారంభం చేసినప్పుడు గాని, ఆ మధ్యప్రాచ్యంలో శాంతి సూర్యోదయం సంభవించదు. తక్కినదిగా ఏమిజరిగినా, అది ఉపశమనమే. అది ఉపశమన మాత్రం గాక, శాంతిగా పరిణమించాలిఅంటే, అగ్రరాజ్యాలు అద్భుత తమ ప్రమేయం లేకుండా అరబ్ రాజ్యాలను, ఇజ్రేల్‌ను ముఖాముఖిగా వారి వ్యవహారాలను వారిని తేల్చుకోవలసిందిగా తీర్చరించడం అవసరం. ఇందుకుముందు అగ్రరాజ్యాలు, ఆ అనంతరం అరబ్ రాజ్యాలు, ఆ అనంతరం ఇజ్రేల్ సిద్ధం అయితే, అప్పుడు ఈ సమస్య ఒక పద్ధతిలో పరిష్కారానికి అవకాశాలు ఏర్పడుతుంది.

సంహావలోకనం:

నాగభూమిలో సుఖాయ్ ప్రకరణం

నాగభూమికి సంబంధించినంతవరకు అదుపు లేదనను పెద్దకి ఒక్కటే వుంది. అదిఓర్పు తితిక్ష. గతవారంలో ఆ నాగభూమిలో జరిగిన సంఘటనల మూలంగా ఈ ఓర్పు ఎంతగా పరీక్షణ మైనదో తెలిసివచ్చింది. జాతీయ సుఖాయ్—అజ్ఞాత నాగప్రపంచంలో నాయకత్వ సాధనకోసం ప్రయత్నం చేశారు. ఫిజో అనుకూలుర చేతుల్లోంచి దాన్ని తనవశంచేసుకున్నారు. ఆ చేసుకున్న పద్ధతి మామూలుగా లేదు. కొంత కొత్తగా వుంది. విపరీతంగా వుంది. అజ్ఞాత నాగనాయక ప్రపంచంలో సంఘర్షణ ఆరంభమైంది. అందులో అసమానం ఏమీలేదు. దీనిలో రాజకీయమైన వివాదాలు గూడా తలఎత్తుతాయి. చర్చలు వెడుతున్నాయి. ముఖ్యంగా లక్ష్యాలను గురించి, చేయవలసిన పనిని గురించి, అనుసరించవలసిన పద్ధతులను గురించి చర్చలు సాగుతాయి. అనాగా భూమిలో ఈ చర్చ జరగడం అవసరం. అప్పుడే పరిస్థితి ఒక పరిణతి చెందుతుంది. అది పరిణతికి వస్తేనే అయివుంటుంది.

నాగుల్లో తీవ్రవాదులకు, అటువంటి పని చేసే సాధనాలన్ని అందుకే ఇవ్వకూడదు. రాజకీయంగా వారికి అచ్చట ఉనికి తప్పి పోయింది. వారికి అచ్చట స్థితిలేదు. అజ్ఞాత నాగప్రపంచంలో సాగుతోన్న ఈ విచిత్రపరిణామాలే ఆ విషయాన్ని రుజా చేస్తున్నాయి. ఇప్పుడు ఇక రాజకీయమైన నష్ట సాగుతూ పుష్కర్ట్రీ వారు మరీ సంబంధాలు తెగినవారై, ఒంటరులై పోతారు. అప్పుడు ఆవిధోహల పని పట్టడం చాలా తేలిక అయిపోతుంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఈ వ్యవహారంలో ఇదేవిధంగా ఆలోచిస్తున్నట్లు తోస్తున్నది. కొంత కాలంక్రిందట దెబ్బ తీస్తే, బాగుంటుందేమో నన్న ఊహవచ్చినా, చైనా నుంచి తిరిగివచ్చే విధోహాగలు ఇంకా బలం పుంజుకోక ముందే ఒక్క తడి తాకితే మీడు పగలకొడితే బాగుంటుందేమోనని అనుకున్నా, చివరికి ఓర్పు చూపించడం దిక్కుక్కే విధానాన్ని పంచుకున్నట్లు తోస్తుంది. సైనికమైన కారణాల దృష్ట్యా చూస్తే మొదటి పద్ధతి ఆకర్షణీయంగా కన్పిస్తుంది. కాని, ధీగా ఆలోచిస్తే రాజకీయంగా చేయవలసిన పనులకు బలం చేకూరుతుంది. ఇక్కడ చేకూరింది.

కోహిమాలో వున్న ప్రభుత్వం రాజకీయ దిగ్బంధనం ప్రకటించింది. ముందు ఆ ప్రభుత్వం గవర్నర్ శ్రీ టి. కె. నెహ్రూతో ఈ వ్యవహారాన్ని గురించి మాట్లాడింది. ఆతర్వాత ఢిల్లీ నాయకులతో మంతనాలు సాగించింది. చివరికి కాల్పుల విరమణను కొనసాగించడానికే నిర్ణయించారు. అట్లా అని భద్రత విషయంలో ప్రమత్తత పనికిరాదు లేదు. నాగాలాండులోను, బర్మా—భారత సరిహద్దుల్లోను గూడా అప్రమత్తంగా వుండాలని ఆజ్ఞలను ఆదేశించడం జరిగింది. ఈ విధానంలో వున్నట్లోపాలు ఈవిధానంలోను వున్నాయి. అయితే వానిని గమనిస్తూ వ్యవహరించడం మంచిదన్న ఆలోచన ఇప్పుడు రీత్య బడింది.

* * *

ఈ విధానం అటుక్క ఫలితాలు ఎట్లా వుండబోతాయో ఇప్పుడు ఎవ్వరూ చెప్పలేరు. నాగప్రదేశాల్లో తీవ్రవాదులు గూడా శాంతి కావాలంటున్నారు. ఢిల్లీలో చాలా జరగాలంటున్నారు, వారే ఏక పక్షంగా కాల్పుల విరమణను పొడిగించారు. గవర్నర్ శ్రీ నెహ్రూ ఇంకా అవిషయమై ఏమీచెప్పలేదు. గాని నాగభూమి సమస్య పరిష్కారం కాదు. 1964లో ఒక ఒప్పందం ద్వారా పాటించిన శాంతి మూలంగా ఈచర్చకు అవకాశం ఏర్పడింది. ఆఒప్పందం పెద్దక్యావికి శాంతకన్నా పెద్ద ఉపపత్తి మరొకటి లేదు.

నాగభూమిలో వున్న సైనిక సమస్యకు శ్రీ సుఖాయ్ సాధించిన విజయంవల్ల నెమ్మది తనము రాదు. చైనానుంచి వచ్చినవాళ్లు లఖంకా నుస్తూ వున్నవారు—అంతా సమయకోసం కాచుకు కూర్చున్నారు. ఆ సమయం గూడా వారు అనుకున్నప్పుడు వస్తుంది. అప్పుడు ఏమో చేయగలమనివారు ఒక ఉద్దేశ్యంతో వుండి వుంటారు. తిరిగి విరోధంగా పోరాటం ప్రారంభం అయితే అప్పుడు రాజకీయమైన ఈ చర్చలు అవి మూలబడి పోతాయని గూడా వారు అనుకుంటూ వుండి వుంటారు. అందువల్ల శ్రీ సుఖాయ్ ఎత్తుగడలను వారుఅంతగా పట్టించుకొనక పోవచ్చు. పోరాటం తెచ్చి, దాన్ని నెత్తిన కొట్టవచ్చని అవతలివారి యోచన అయివుంటుంది.

నాగుల్లో తీవ్రవాదులకు, అటువంటి పని చేసే సాధనాలన్ని అందుకే ఇవ్వకూడదు. రాజకీయంగా వారికి అచ్చట ఉనికి తప్పి పోయింది. వారికి అచ్చట స్థితిలేదు. అజ్ఞాత నాగప్రపంచంలో సాగుతోన్న ఈ విచిత్రపరిణామాలే ఆ విషయాన్ని రుజా చేస్తున్నాయి. ఇప్పుడు ఇక రాజకీయమైన నష్ట సాగుతూ పుష్కర్ట్రీ వారు మరీ సంబంధాలు తెగినవారై, ఒంటరులై పోతారు. అప్పుడు ఆవిధోహల పని పట్టడం చాలా తేలిక అయిపోతుంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఈ వ్యవహారంలో ఇదేవిధంగా ఆలోచిస్తున్నట్లు తోస్తున్నది. కొంత కాలంక్రిందట దెబ్బ తీస్తే, బాగుంటుందేమో నన్న ఊహవచ్చినా, చైనా నుంచి తిరిగివచ్చే విధోహాగలు ఇంకా బలం పుంజుకోక ముందే ఒక్క తడి తాకితే మీడు పగలకొడితే బాగుంటుందేమోనని అనుకున్నా, చివరికి ఓర్పు చూపించడం దిక్కుక్కే విధానాన్ని పంచుకున్నట్లు తోస్తుంది. సైనికమైన కారణాల దృష్ట్యా చూస్తే మొదటి పద్ధతి ఆకర్షణీయంగా కన్పిస్తుంది. కాని, ధీగా ఆలోచిస్తే రాజకీయంగా చేయవలసిన పనులకు బలం చేకూరుతుంది. ఇక్కడ చేకూరింది.

ఇప్పుడు శ్రీ సుఖాయ్ పెట్టుకున్న ఈ తగాదా, పట్టి కాపేపు తగాదా తప్ప, మరేమీ కాకపోవచ్చు. అటువంటివిగూడా ఇక్కడ లేదనలేము. అజ్ఞాత నాగ ప్రపంచంలో ఒకరికి ఒకరికి పడక ఇది పుట్టిందని అన వచ్చు. నాగ ప్రపంచం అంతా తేగల మయం. ఈ తేగలమధ్య తగాదాలు నడుస్తూ వుంటాయి. ఫిజోకు బలంవున్న చెడేమార్గంలో అంగామీలాది పైచేయిగా వుంది. ఆ అంగామీ తెగకు ఇతర తెగలకు పడకేదు. నిజమే. శ్రీ సుఖాయ్ సేమా తగవాడు. ఆ సేమాదు తెగను అంగామీలు అజ్ఞాత నాగనాయకత్వ స్థానాలలోంచి క్రమంగా తోసివేసి ఫిజో భక్తులను ఆ స్థానాలలో చేర్చారు. వాళ్లంతా అంగామీలు. ఫిజో కూడా అంగామీ టి. ఇది రవరవలు పెంచింది. దీనికి తగ్గట్టు చెడేమార్గం నాయకుడు శ్రీ ఎస్.సోయ్— తన అధ్యక్షపద్ధతి పరిపాలనాన్ని అక్కడ విధించాడు. శ్రీ సుఖాయ్ ప్రధానమంత్రి పదవినుంచి బర్తరఫు చేశాడు. ఇట్లా ఈ తెగలమధ్య తగాదా గూడా సిద్ధాంతం నిపాదం రూపం ధరించింది. శ్రీ సుఖాయ్ అదేమనిగా శాంతివాది అయిపోయినాడు. ఈ శాంతివాదాన్ని అతను ఒకందుకే వినియోగించాడ — చెడేమార్గం నుంచి తన్ను వేరుచేసుకొని చూపడంకోసం. అంతే అనిపిస్తుంది.

ఇప్పుడు అజ్ఞాత నాగప్రపంచంలో ఈ అధికార పరివర్తనాన్ని నిధించకముందు గూడా శ్రీ సుఖాయ్‌కి మంచి అండ బలము వున్నాయి. చెడేమా వర్గం నాయకత్వం అంటే అగ్రగామితో వున్నవాళ్లు దాలమంచి వున్నాన్న ఎస్.హాస్యా అధ్యక్ష పరిపాలనం ఆరంభం అయినతర్వాత ఆయన దాలమంచి అజ్ఞాత నాగవ్యవస్థలోని అధికార స్థానాలలోంచి తొలగించాడు. క్రిందటివారం శ్రీ సుఖాయ్ నడిచిన పద్ధతిలో ఈ అసంతృప్తివర్గాల నన్నింటిని కలుపుకొని వచ్చే దోరణి స్పుటంగా కన్పించింది. ఇప్పుడు శ్రీ సుఖాయ్ పెట్టిన వ్యవస్థలో అధ్యక్షుడు శ్రీ కెషేమా. ఇతను నాగజాతులలో సిభారి అన్న తెగకు చెందినవాడు. ఇట్లా చేయడంలో వున్న అర్థం ఇది. అంగామీలైతే అంతా తామే బావుకుంటామనుకున్నారు., సేమాలలట్లాకాదు., అందరిని సమంగా చూడ్డం సేమాల పద్ధతి—అన్న ఉమ్మన్ను ఇచ్చట శ్రీ సుఖాయ్ ప్రదర్శిస్తున్నాడు. ఇప్పుడు శ్రీ సుఖాయ్—ఈ కొత్త వ్యవస్థలో ప్రధాన మంత్రిగా పెట్టిన మనిషి వున్నాడు. ఆయన స్కాటాహాన్. పూర్వం అంతా కలిసివున్న రోజుల్లో ఈయన ఆధ్యక్షుడు. ఆ తర్వాత చెడేమార్గం త్రోసివెయ్యగా దిక్కులేక తిరుగుతూ వచ్చాడు. శ్రీ సుఖాయ్ ఇప్పుడు ఆయన్ను పైకి ఎత్తాడు. శ్రీ సుఖాయ్ ఈ నూతన వ్యవస్థలో ఒక్కటే పనిని పుచ్చుకున్నాడు. అది పార్టీ నాయకత్వం. చెడేమా కామాటంలో ఫిజో పెట్టుకున్న సంబంధం వంటిదే, ఇప్పుడు ఈ నూతన వ్యవస్థలో శ్రీ సుఖాయ్ పెట్టుకున్న సంబంధం కూడాను.

శ్రీ సుఖాయ్ యేమి, శ్రీ సు టి ఏ మొన్న మొన టేదాకా ఏమి మాట్లాడుతూ వచ్చారో తెలియడం పెద్ద కష్టమైన విషయంకాదు. మొన్న అసెంబ్లీలో నాలుక్కు ఆగస్టు వరకు, వారు మాట్లాడివున్న మాటలను పరిశీలిస్తే, వీరికి— ఫిజో ముఖాకువున్న లేదా పట్టి మాటల్లో తప్ప, అర్థంలో,తత్వంలో ఏమీలేదని నిశ్చయం అవుతుంది. అజ్ఞాత నాగ విధోహాలు చైనాతో పెట్టుకుంటున్న సంబంధాలను గురించి మొన్న అల్లెలో శ్రీ సుఖాయ్‌ని ప్రశ్నించినప్పుడు ఆ సంబంధాన్ని అతను ఇట్లా సమర్థించడానికి సిద్ధపడ్డాడు: "ఇది మాకు నావుపలుకుల సమస్య. అందువల్ల మేము అన్ని రకాల పరిస్థితులను ఎదుర్కొనవలసి వుంటుంది. అందుకోసం సర్వాహా పడటం అవసరం కాదా" అని. శ్రీ సుఖాయ్ ఏమీ— చైనా నుంచి ఆయుధాలు తెచ్చుకొనడం— కాల్పులవిరమణను ఉల్లంఘించడమేనని అంగీకరిస్తాడు. కాని— ఈ వ్యవహారం— అసలు యీ సమస్య పరిష్కారం కావడం ఆలస్యం అవుతున్నదన్నదే మా మనుష్యులు పూర్వం పాకిస్తాన్ దగ్గరికి వెళ్లినట్లు, ఇప్పుడు చైనాదగ్గరకు వెడుతున్నారు— అంతే." అన్నాడు.

ఇచ్చట ఇట్లా పరిస్థితి సందిగ్ధంగావుంది. నాల్కలు ఎటువంగమంటే అటు వంగుతాయి. ఈ నాల్కలు వంచడం అజ్ఞాత నాగనాయకులు మొదలాళ్లు, అదివేరే విషయం. ఇప్పుడు విషయం ఇది. సుఖాయ్—స్వా నాయకత్వం కోరుతున్నది ఏమిటి? గత వారంలో జరిగిన సంఘటన, వాటితెగలమధ్య పోరాటంవంటి లక్షణం కల్గిందా? లేక అంతకంటే లోతైనవా. చెడేమా మాటా అనుసరించి విపత్కర విధానం మంచి నాగజాతి అజ్ఞాత విధోహాల

ఈ జంట బయటికిలాగి, ఫనతలపడేస్తారు? ఢిల్లీలో గూడా ఈ ప్రత్యేక సికర సమావేశాలు కుదిరినట్లు కన్పించదు. కేంద్ర ప్రభుత్వం నిరీక్షిస్తున్నది. అంతా పరీక్షితమైనే వున్నారు. ఈ నాటకంయొక్క నిర్వహణ సంధి ఏవిధంగా వుంటుందా? అని.

ఇప్పుడు ఫిజో అట్లు ఇంతజరిగిన అనంతరం వారు మూసుకొని, చేతులు కట్టుకొని కూర్చుంటారని అనుకోరాదు. ఇందులో ఎర్రుబాటు ఏమన్నా సాధ్యం అవుతుందేమో చూస్తాడని (ప్రయత్నం సాగిస్తారు. కొత్త పోరాటానికి సిద్ధం అవుతూ వుంటారు. (అప్పుడు రాజకీయస్థాయి గుజలు నిజంగా అనవసరం అయిపోతాయి). ఇట్లా నాగభూమి చదరంగం జటిలమైన పాకంలో పడింది. ఇందులో కేంద్రంగాని, నాగరాష్ట్ర ప్రభుత్వంగాని చేయగల్గింది ఏమీలేదు. ఏమి జరుగుతుందో చూస్తూ కూర్చోడం తప్ప. ఇప్పుడు శ్రీ సుఖాయ్ విధోహం పదిలి బయట పడుతున్నాడని అనుకుందామన్నా, అతని యీమార్పు సికరమే అన్న దోరణి వహించినా, భారత ప్రభుత్వం నాగ వ్యవహారంలో ఏమీ త్రుము ఏమరి వ్యవహరించడానికి వీలులేదు. ఫిజోబిట్ లక్ష్యాలతో, సిద్ధాంతాలతో పూర్తిగా తెగతెంపులు చేసుకుపోవటంతరకు వరకు సుఖాయ్ మాటాలో గూడా మంతనాలు చేసి లాభంలేదు. అతను ఆ తెగతెంపులు చేసుకొనడానికి సిద్ధంగా వేచివున్నాడనుకుందాము, అప్పుడుగూడా, అందుకుగూడా సమం ఓర్పు, సహనము, తితిక్షచూపించవలసే వుంటుంది.

* * *

నాగభూమిలో జరిగిన యీ సంఘటనలు ఒక్క నాగభూమిలేగాక, ప్రక్కన వున్న రాష్ట్రాలకుకూడా చాలా ముఖ్యమైనవి. నా గు ల యొ క్క తిరగుబాటు విజయం తిరుగుబాటుకు ప్రాదిలాన్ని ఇచ్చింది. విషయం వేరుగా చెప్పనవసరం లేదు. వారికి వీరు కొంత సహాయం గూడా చేసివున్నట్లు చెప్పడానికి ఆధారాలు వున్నాయి. ఆయుధాల సప్లయి, శిక్షణ ఇవ్వడం మొదలైనటువంటి అందువల్ల ఇప్పుడు ఇచ్చట వారికి వీరికి సచ్చెమ్మ వలసింది, తెలిసేట్టు చేయవలసింది ఒకటి వుంది. స్వయంపాలనం అన్న దానికోసం సాయుధమైన తిరుగుబాటు చేయనవసరం లేదు. అట్లా తిరుగుబాటు చేస్తే, ఏ ప్రభుత్వము సహించదు. ఆతిరుగుబాటుఅణచి వేయడం కన్నా అచ్చట ఆ ప్రభుత్వానికి వేరే కర్తవ్యం వుండదు.

మిజో కొండల్లో 1966 లో అల్లర్లు ప్రారంభం అయినాయి. మిజో నేషనల్ ఫ్రంటు ఎదురుతిరిగింది. ఇప్పుడు ఆ ఎత్తడి తగ్గిపోతోంది. మిజో ఫ్రంటు ప్రాబల్యం తగ్గి, అచ్చట నూతన రాజకీయ శక్తులు ఆవిర్భవిస్తున్నాయి. మిజో నేషనల్ కాంగ్రెస్ పేర ఒకపక్షం ఒయలుదేరుతోంది. శాంతియుతంగా ఈప్రయత్నాన్ని పరిష్కారం చేసుకొనడం అన్నది ఈ పార్టీ లక్ష్యం. ఈ మిజో కాంగ్రెస్ నాయకుడు శ్రీ డెంగ్‌ధ ఆసనా. అచ్చటి కొండజాతుల ఆకాంక్షల సాధ్యాలకి ఆయన కొత్త ఉపకరణాన్ని సృష్టిస్తున్నాడు. మిజోయూనియన్‌గూడా వుంది. ఇప్పుడు మిజో ఆలయన్ కౌన్సిల్ వారి అధినంలోనే వుంది. కాని ఇప్పుడు ఈకొత్త పార్టీ మూలంగా ఈప్రయత్నాన్ని శుద్ధంగా పరిష్కారంచేసుకొనేందుకు వీలు ఏర్పడుతున్నది.

(స్టేట్‌మన్ సౌజన్యంతో)

సోషలిజం నిర్మాణం ఆయుధాలతో సాధ్యంకాదు

ప్రెసిడెంట్ టిటో ప్రకటన

బోసిజెక్ (యుగోస్లావియా), నవంబరు 11: సోషలిజం (సామ్యవాదం) అనేది ఆయుధాలతోగాని, పరిపాలన విధానాల వలనగాని ఏర్పాటు చేయటం అసాధ్యం అని ప్రెసిడెంట్ టిటో నేడిక్కడ 2 లక్షల మంది ప్రజలు పాల్గొన్న బహిరంగ సభలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

చెకోస్లావాకియాపై సోవియట్ దురాక్రమణను, దానివలన యుగోస్లావియాకు రాగల ముప్పును దృష్టిలో పెట్టుకొని శ్రీ టిటో "ఈ సంవత్సరం ఒక విషయం మనకు కలవరపరిచింది—సార్వభౌమాధికారం, స్వాతంత్ర్యం సమస్య—" అన్నారు.

"మన సార్వభౌమ అధికారానికీ, స్వాతంత్ర్యానికీ మూల్యం, రక్తధారలతో చెల్లించామనీ, ఎవ్వరూ కూడా, మనకు ప్రమాదం కల్గించటంగానీ, చెరుచేయటంగానీ, చేయజాలరని ఇదివరకే స్పష్టం చేశాం. ఎప్పుడూ స్పష్టం చేస్తూనే వుంటాము" అని శ్రీ టిటో ఉద్ఘాటించారు.

"బయటి విమర్శకులు మన దేశంలో వున్నది సోషలిజం కాదనీ, పరోక్ష ప్రజాస్వామ్యం అని అంటారు, కాని సోషలిజం ఆయుధాలతోను, పరిపాలనా విధానాలతోను ఏర్పాటు చేయటం అసాధ్యం. ప్రసిద్ధ సమితి ద్వారానే వారి ఎరుకతోనే సోషలిజం నిర్మాణం సాధ్యం అవుతుంది అని మనం చెప్పాము" అన్నారు ప్రెసిడెంట్ టిటో.

—:o:—

మా వోతో యూహ్యాఖాన్ సమావేశం

హాంగ్‌కాంగ్, నవంబర్ 11: చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మావోసేటుంగ్‌తో నేటి రాత్రి పాకిస్తాన్ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ మహమ్మద్ యూహ్యాఖాన్, పాకిస్తాన్ సైనిక ప్రతినిధివర్గంలోని ఇతర సభ్యులు కలుసుకొన్నారు అని రేడియో పెకింగ్ తెలియచేసింది.

చైనా నాయకుడు పాకిస్తాన్ సైనిక ప్రతినిధివర్గం సభ్యులతో కరచాలనం చేసి వారితో స్నేహపూర్వకంగా సంభాషించారని రేడియో పెకింగ్ పేర్కొన్నది.

ఈ సందర్భంగా, చైనా ప్రధాని చౌఎన్‌లై, పార్టీ ప్రధాన సిద్ధాంతవేత్త కాంగ్ షెంగ్, చైనా సైన్యాధిపతి హ్యాంగ్ యుంగ్—షెంగ్, వైమానికదళం కమాండర్, పుపాషెయాన్, పాకిస్తాన్ దరఖాస్తుదారుకూడా హాజరైనారని రేడియో తెలియజేసింది.

ఇజ్రేల్‌కు ఫ్రెంచి మిరేజ్ విమానాలు

ఆల్ అహ్రాం వెల్లడి

కైరో, నవంబరు 11: ఫ్రెంచి మిరేజ్ విమానాలు యిటీవల విడిభాగాల పేరుతో ఇజ్రేల్‌కు సప్లయి కాబడినట్లు ఈజిప్టియన్ పత్రిక అల్‌అహ్రాం నిన్న వెల్లడించింది.

గత ఏడాది పశ్చిమాసియాలో యుద్ధం జరిగిన సమయంలో ఆయుధాల సప్లయిపై విధించిన ఆంక్షలను వ్యతిరేకించి రాజకీయ పారిశ్రామిక వర్గాలవారు మిరేజ్ విమానాలను మూడవ దేశం ద్వారా ఇజ్రేల్‌కు సప్లయి చేయాలని కోరుతున్నట్లు పత్రిక పేర్కొన్నది.

జెనీవాలోని పాశ్చాత్య దౌత్యవర్గాలద్వారా ఈ విషయాలు తెలిసినట్లు పత్రిక వ్రాసింది.

మద్రాసు సిబ్బందికి వైద్య అలవెన్సు

ప్రభుత్వం కొత్త ప్రతిపాదన

మద్రాసు, నవంబర్ 11: మద్రాసు ప్రభుత్వోద్యోగులకు మండుల ఖర్చులను యిచ్చే బదులు నిర్ణీతమైన అలవెన్సు యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఉద్యోగుల వైద్యం బిల్లులను పరిశీలించడం కష్టంగా వున్నందువల్ల, ప్రస్తుత పద్ధతి చాలా ఖర్చుతో కూడివున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా అభిప్రాయపడుతున్నది.

ఈ అలవెన్సు రేటు యీ విధంగా వుంటుంది: 150 రూపాయలు, అంతకు తక్కువ జీతం వచ్చే వారికి పది రూపాయలు, రు. 150—300 జీతం వచ్చేవారికి 15 రూపాయలు, 300 రూపాయలు, అంతకన్నా ఎక్కువ వచ్చేవారికి 20 రూపాయలు.

ఎవరైనా ఉద్యోగి అనుమతి లేకపోతే ప్రభుత్వం యిదివరకు వలెనే మొత్తం ఖర్చు నంతటినీ భరిస్తుంది.

ఈ ప్రతిపాదన ముఖ్యమంత్రి ఆమోదం పొందవలసి వున్నది.

—o.o—

మధ్యప్రాచ్యం

—o:o—

మధ్యప్రాచ్యంలో పరిస్థితి తిరిగి అవ్యవస్థలో పడుతున్నది. గున్నార్ జారింగ్ దౌత్యం దాదాపు విఫలమైందనుకొని కొందరు అంటుంటే, ఇంకా విఫలంకాలేదు; ఊరికే కొంత ప్రతిష్టంభనలో పడింది అని కొందరు అంటున్నారు. ఈలోగా అరబ్ రిపబ్లిక్ ఇజ్రేల్‌కు హెచ్చరిక, ఇజ్రేల్‌కు రష్యా హెచ్చరిక, ఇట్లా ఒకరిని ఒకరు హెచ్చరించుకొనడంలో ప్రజ్ఞలు మాపించుకొంటున్నారు. ఈజిప్టువారు కందకాలు మొదలైనవి త్రవ్వను కూడా త్రవ్వుతున్నారు. జారింగ్ దౌత్యం సఫలం కాకపోతే, ఈ మధ్యప్రాచ్యం సమస్యను నైతిక పద్ధతిలో పరిష్కరించుకొనదానికే అరబ్ రిపబ్లిక్ అభిలషిస్తున్నట్లు కైరో రేడియో ప్రకటిస్తూ ఉన్నది. ఇజ్రేల్‌కు అమెరికావారు సహాయం చెయ్యరాదని, ఇజ్రేల్‌ను అమెరికా సమర్థించరాదని గూడా అరబ్ రిపబ్లిక్ వారు భావిస్తున్నారు. ఇజ్రేల్ గనుక భద్రతామండలి ఆమోదించిన నవంబరు తీర్మానాన్ని ఆమోదిస్తే ఏని జరిగిపోతుందన్న అభిప్రాయంకూడా ఒకటి వ్యక్తం చెయ్యబడుతున్నది.

అంతేగాని ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసుకొనడానికి మార్గం ఏమిటి అని ఎవ్వరూ ఆలోచించడంలేదు. ఈ వ్యవహారంలో భద్రతా మండలి చాలా తీర్మానాలు చేసింది. ఆ తీర్మానాలలో ఎన్ని తీర్మానాలను ఎవరెవరు ఎంతగా ధర్మంగా పాటించాలన్నది గూడా ఇప్పుడు ప్రశ్నే అవుతున్నది. కాబట్టి ఈ వ్యవహారం తీర్మానాలతో పరిష్కారం కాదన్నది ఎప్పుడో తేలిపోయింది. ఎందుచేతనంటే ఈ తీర్మానాలు అటు ఇటు గూడా రాజకీయాలకోసం ఉపయోగించుకోనడమే తప్ప, అసలు సమస్యల పరిష్కారం కోసం ఎవరూ ప్రాతిపదికగా తీసుకొంటున్న ధోరణి ఈ సమస్యయొక్క చరిత్రలో ఇంతవరకు వ్యక్తం కాలేదు. ఇజ్రేల్‌ను ఏర్పాటుచేస్తూ ఐక్యరాజ్యసమితి ఏర్పాటుచేసిన తీర్మానాన్ని అరబ్ రాజ్యాలు ఆమోదించి ఉంటే, ఈ తగాదాకు ఎప్పుడో పరిష

ఎరువులఫ్యాక్టరీలు రష్యా సహకారం

మాస్కోలో ప్రతినిధి వర్గాన్ని పంపాలని ప్రభుత్వ యోచన : రఘురామయ్య వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 11 :

భారత దేశంలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడంలో సహకరించేందుకు రష్యా వ్యక్తం చేసిన సంసిద్ధతను ఎంతవరకు వినియోగించుకోవడంలో సరిగ్గా లేదు కాబట్టి సోవియట్ యూనియన్‌కు ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని ప్రభుత్వం యోచిస్తున్నదని పెట్రోలియం, రసాయనిక ద్రవ్యాల శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో తెల్పారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు ఇటీవల సోవియట్ యూనియన్ సందర్శించి వస్తూను, భారత దేశంలో రసాయనిక ఎరువుల ఉత్పత్తిపెంచే పక్షాన ఆ దేశం ఆసక్తి చూపించిందని కూడా ఈ నెల ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ రఘురామయ్య చెప్పారు.

తాతా ఎరువుల కర్మాగారం విషయమై తుదినిర్ణయానికి రావడంలో జరుగుతున్న ఆలస్యానికి సభ్యుల విమర్శను ఆయన ఎదుర్కొనవలసి వచ్చింది.

గుజరాత్‌లో మిటా పూర్ వద్ద ఒక ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి తాతా సంస్థ చేసిన ప్రతిపాదనలో ప్రభుత్వం కొన్ని సవరణలు సూచించిందా? అని డా. రనేన్ సేన్ ప్రశ్నించగా ఎప్పటికప్పుడు కొన్ని సవరణలను సూచించడం జరిగిందనీ, అని ఆమ్మోనియా ప్రమాణానికి సైనేడ్ జట్టీ ఏర్పాటుకు, ప్రభుత్వానికి ఉండవలసిన భాగస్వామ్యానికి సంబంధించినవనీ మంత్రి సమాధానం చెప్పారు.

కొన్ని సూచనలు ఆమోదించబడినవనీ, ఈ విషయం ఇంకా పరిశీలనలో ఉన్నదనీ కూడా ఆయన వివరించారు.

ఈ ప్రతిపాదన ప్రణాళికా సంఘం పూర్తిగా తిరస్కరించిందా? అని అడుగగా, పథకాన్ని ఆమోదించే పక్షాన ప్రణాళికా సంఘంకొన్ని సవరణలు సూచించిందని శ్రీ రఘురామయ్య తెలియజేశారు.

ఈ ప్రతిపాదన ఆమోదంకోసం, అనుమతి కోసం యాభయ్ గుజరాత్ ఎదురు చూస్తున్నదని శ్రీ ఆర్. కె. మిస్ తెల్పారు.

శ్రీ రఘురామయ్య ఇందుకు ప్రత్యుత్తరమిస్తూ ప్రభుత్వం కూడా అంతకంటే ఎక్కువగా ఆదుర్దా పడుతోందనీ, అయితే ఇది రు. 200 కోట్లు పెట్టుబడి అవసరమయ్యే పథకమనీ, ఇందులో విదేశీ పెట్టుబడి చూడవలసిన పెక్కు అంశాలు ఉన్నవనీ చెప్పారు.

శ్రీయుతులు నాథ్‌పాయ్, పిలూమోడీ సహా పలువురు సభ్యులు, ఈ పథకం విషయమై జరుగుతున్న జాప్యాన్ని విమర్శించారు.

సిద్ధాంత సంబంధమైన పిడివాదం, మంత్రుల స్వప్రయోజనాలు జాప్యానికి కారణమవుతున్నాయని శ్రీ పిలూమోడీ ఆరోపించగా శ్రీ రఘురామయ్య ఆ ఆరోపణను ఖండించారు. ఏ మంత్రికీ ఇందులో స్వప్రయోజనాలు లేవనీ, అలాంటివే ఉంటే ఈ పథకం ఏనాడో మంజూరయ్యేదనీ అన్నారు.

అమ్మోనియా ప్రాతిపదికగా పనిచేసే ఎరువుల ఫ్యాక్టరీ నొకటి విశాఖపట్టణంలో నెలకొల్పేందుకు అమెరికాకు చెందిన అక్సిడెంటల్ ఆయిల్ కంపెనీని అనుమతించడం, ఆ కంపెనీకి మెజారిటీవాటా ఇవ్వడానికి అంగీకరించడం జరిగిందా ? అని శ్రీ ఉమానాథ్ అడిగారు.

'తాతాసంస్థకు సమగ్రమైన అనుమతి ఇవ్వడానికి ఇది నాంది అని భావించవచ్చునా ?'' అని కూడా ఆయన ప్రశ్నించారు.

శ్రీ రఘురామయ్య ఈ ప్రశ్నకుజవాబిస్తూ, ఆ కంపెనీ ఈ దేశంలో సప్తాహంనుంచి అమ్మోనియా ఉత్పత్తి చేస్తుందనీ, కర్మాగారంలో దానికి 52.5 శాతం వాటా ఇచ్చిన మాట వాస్తవమేనని తెల్పారు. అయితే ఇది ప్రభుత్వం ఈనాడు అనుసరిస్తున్న విధానానికి అనుగుణమేనని, 'రేపటి మరొకదానికి నాంది కా''దని కూడా ఆయన చెప్పారు.

అమ్మోనియాను శాశ్వతంగా దిగుమతి చేసుకునే ప్రసక్తే లేదనీ, నిర్మించబడిన ప్రతిపాదనకింద ఏడు సంవత్సరాలు మాత్రమే అమ్మోనియాను దిగుమతి చేసుకునేందుకు తాతాకంపెనీ అనుమతించడం జరుగుతుందనీ మంత్రి వివరించారు.

ఫక్తూన్‌లకు, పాక్ సైన్యానికి సంఘర్షణ

13 మంది పాకిస్తాన్ సైనికుల హతం

న్యూఢిల్లీ, నవంబర్ 11 : పాకిస్తాన్ సైన్యాలతో బెలూచీ, ఫక్తూన్ జాతీయ వాదులకు చెక్కు సంఘర్షణలు జరిగాయనీ, వీటిలో పదముగ్గురు పాకిస్తాన్ సైనికుల ప్రాణమర్యాదనీ అధికారిక రేడియో ప్రకటించింది.

జాతీయవాదుల పై పాకిస్తాన్ సైన్యాలు దాడి చేసినందువల్ల ఈ సంఘర్షణలు జరిగాయనీ, వీటిలో 13 మంది పాకిస్తాన్ సైనికులు చనిపోయారనీ, అనేకమంది గాయపడ్డారనీ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

దక్షిణ ఫక్తూన్‌లో కొందరు ఫక్తూన్ వాయకుల ఆస్తులను పాకిస్తాన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.



ప్రధాని శ్రీమతి గాంధీ ఈ నెల 11 వ తేదీన రాజస్థాన్ కరువుప్రాంతాలలో పర్యటించినప్పుడు, తి. పట్నీర్‌లో జరిగిన సభలో ప్రసంగించారు

హైదరాబాద్‌కు బి.వి.సుబ్బారెడ్డి రాక

విదేశపర్యటనానంతరం

("ఆంధ్రపత్రిక", ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 11: ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేటి ఉదయం న్యూఢిల్లీనుంచి నేరుగా బేగంపేట విమానాశ్రయంలో దిగినపుడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మంత్రులు, శాసనసభ కార్యదర్శి శ్రీ జి. వి. రామారావు ప్రభృతులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

శ్రీ సుబ్బారెడ్డి బహామాదీవుల రాజధానియైన నాసాలో యూ నెల నుంచీ వారంలో జరిగిన కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశానికి హాజరయారు. వారు తమ పర్యటనలో రోమ్, జనీవా, పారిస్, లండన్, న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌లు చూశారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తాము ప్రపంచ పర్యటనలో చూచినదానినిబట్టి పాశ్చాత్య దేశాలు ఫిబ్రవరి నెలలో మనకన్నా ఎన్నో రెట్లు ముందంజ వేశాయని, అయితే ఆధ్యాత్మిక రంగంలో సంస్కృతి వికాసంలో భారత దేశం ఉన్నత్తమ రీతులు గోచరించిందని అన్నారు. నాకు సమావేశంలో ప్రపంచ భద్రత, అభివృద్ధి పొందుతున్న దేశాలకు సంపన్న దేశాలు సహాయం చేయడం గురించి, వియత్నాం ముప్పుగల సమస్యలు చర్చించారని భారత ప్రతినిధివర్గానికి లోక్‌సభ సభాపతి శ్రీ నీలంసంజీవరెడ్డి నేతృత్వం వహించారని ఆయన అన్నారు. బహామా దీవుల గవర్నర్ సమావేశాన్ని ప్రారంభించగా బహామా ప్రధాని స్వాగతమిచ్చారని చెప్పారు. బహామా బ్రిటిష్ వలస ప్రాంతమని, లక్షా 20 వేల మాత్రమే జనాభా కలదని యాత్రికాదాయంపైననే దేశం సంపద ఆధారపడి వున్నదని చెప్పారు. పాకిస్తాన్ ప్రతినిధి కాశ్మీర్ ప్రజలకుస్వయం నిర్ణయాధికారం గురించి ప్రస్తావించినపుడు రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీయుత సైగల్ అల్వా జవాబిస్తూ ఆక్రమణలో కాశ్మీర్‌నుంచి స్వదేశీయులను వెనుకకునూరల్చని, ఫక్తూనిస్తాన్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం లున్నదని, అనుకున్నట్లయితే ఎరుగని పాకిస్తాన్ స్వయం నిర్ణయాధికారంగూర్చి ఎలామాట్లాడగలదని అడిగారని సభాపతి చెప్పారు.

పాశ్చాత్య దేశాలలో జపాన్ అభివృద్ధి ప్రశంసనీయమని అన్నారు.

అవిశ్వాస తీర్మానం: లోక్‌సభలో చర్చ

(1వ పేజీ తరువాయి)

కోరిన కారణంగా వారికి ఇది జరిగిందని ఆయన అన్నారు.

అవసర ప్రాతిపదికపై కనీస వేతనం నిర్ణయించేందుకు తగిన వనరులు తమ వద్ద లేవన్న ప్రభుత్వం అభిప్రాయాన్ని తాను అర్థం చేసుకోగలనని, కాని ప్రభుత్వం ఈ విషయంపై నిష్పక్షపాతి తీర్పుకు అంగీకరించి వాలనీ, పార్లమెంటుముందు ప్రస్తావించి, తీర్పును తిరస్కరించవలసిందిగా సభను కోరవుండవలసిం దన్నారు.

కోట్లాది ప్రజల కనీసావసరాలు ఇంకా తీర్చలేకుండావున్న సమయంలో అవసర ప్రాతిపదికపై కనీస వేతనం నిర్ణయించాలని ప్రభుత్వోద్యోగులు ఏవిధంగా కోరగలరని ప్రశ్నిస్తూ, సెప్టెంబర్ 21 న తేదీన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చేసిన రేడియో ప్రసంగాన్ని గురించి శ్రీ గుప్తా ప్రస్తావిస్తూ, ఈ పరిస్థితికి దేశాన్ని కనీసం 20 సంవత్సరాలపాటు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు.

ప్రభుత్వ ప్రణాళికలపై 32 వేల కోట్ల రూపాయల ఖర్చుపెట్టారని, ఇంత జరిగిన తర్వాత కూడా ప్రభుత్వం ప్రజలకు కనీసావసరాలు తీర్చలేకపోతే, అధికారపక్షంలో వుండే హక్కు లేదని, ఈ సమస్యపై అది రాజీనామా చెయ్యాలని ఆయన అన్నారు.

గత 20 సంవత్సరాలలోను ప్రభుత్వం ఎన్నడైనా జాతీయసంపద ఎంపికిని గురించి ఆలోచించిందా ? అని శ్రీ గుప్తా ప్రశ్నించారు. గుత్తపెట్టుబడుల దర్యాప్తు సంఘం సమర్పించిన వివేదికలో 75 వాణిజ్య సంస్థలు ప్రణాళికా రంగం పెట్టుబడిలో 45 శాతంపై ఆధిపత్యం కలిగివున్నట్లు తెలిపిందని, ప్రభుత్వం విధానం ''జప్తింగుకు తిరిగే దోరణిలో'' వున్నదని ఆయన అన్నారు.

సెప్టెంబర్ 19 న తేదీన ఇంద్రప్రస్థ భవనంలో కేంద్ర పబ్లిక్‌వర్క్స్ శాఖసిబ్బందిపై పోలీసులు జరిపిన అత్యాచారాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇది ఆలోచించేందుకు సంబంధించిన సుదీర్ఘగాథ అని అన్నారు.

ఈ సంఘటనలపై డిప్యూటీ కమిషనర్ ఒకరు జరిపిన దర్యాప్తుపట్ల శ్రీ గుప్తా తన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇది ''కంటితిరుగుడిచేవిధంగా'' వున్నదన్నారు. వాస్తవ విషయాలను బయటకు తెప్పించేందుకు న్యాయ విచారణ జరిపించాలని ఆయన కోరారు.

సమ్మె విషయానికొస్తే ప్రభుత్వం వాదాన్ని ఆయన ఖండిస్తూ, లక్షలాది సిబ్బంది పనికి హాజరు కాకపోవడం, 65000 మంది సర్వీసులు తొలగించడమే సిబ్బంది అభిప్రాయాలను ప్రతిబింబిస్తున్న దన్నారు. ఆర్డినెన్స్ జారీచేసిన తర్వాత, సర్వీసులు రద్దుకాగలవని బెదిరించిన తర్వాతనే ఇవన్నీ జరిగినవని ఆయన చెప్పారు.

మంత్రివర్గ కార్యదర్శి మంత్రులకు పంపిన విజ్ఞప్తిని గురించి శ్రీ గుప్తా ప్రస్తావిస్తూ, సిబ్బంది న్యాయమైన ఇబ్బందులను ప్రభుత్వం పరిశీలించవలసి వుండేదని ప్రధానిగాంధి స్వయంగా చెప్పిన విషయాన్ని పేర్కొన్నారు. ఆ విజ్ఞప్తిని సభముందు వుంచాలని ఆయన కోరారు. ఈ విషయంలో ఉపప్రధాని మొరార్జీ దేశాయ్ ప్రధానికి తీవ్ర అభ్యంతరం తెలియజేశారని ఆయన అన్నారు.

ఆ సమయంలో శ్రీమతిగాంధి, శ్రీ దేశాయ్ కూడా సభలోనే వున్నారు. శ్రీ గుప్తా వ్యాఖ్య ఉపప్రధానికి నచ్చు తెప్పింపగా, శ్రీమతిగాంధి అలాంటి అభ్యంతరం ఏదీ రాదేదని సూచించారు.

శ్రీ చంద్రజిత్ యాదవ్ ప్రసంగం

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ, ఈ తీర్మానం రాజకీయ ప్రేరితమైనదని అన్నారు. కేంద్రప్రభుత్వోద్యోగులకు పరిస్థితిని గురించి సార్వత్రికంగా పరిశీలించవలసివున్నదన్న విషయంలో సందేహం లేదని, కాని ఇది జరగవలసినది అవిశ్వాస తీర్మానంద్వారా కాదని ఆయన అన్నారు.

సమ్మెలో పాల్గొనని సిబ్బందిని ఆయన అభినందించారు. మొత్తం 26 లక్షలమంది సిబ్బంది కూడా సమ్మె జరిపితే, పరిస్థితి నిజంగా తీవ్రంగా పరిణమించి వుండేదని, పరిసర ప్రాంతాలు, దుర్భిక్ష ప్రాంతాలలో జరగవలసిన సత్వర సహాయ కార్యక్రమాలు నిలిచిపోయేవని అన్నారు.

సమ్మె జరగవలసిందిగా కేంద్రప్రభుత్వ సిబ్బందిని ప్రోత్సహించినందుకు ప్రతిపక్ష నాయకులను ఆయన నిందిస్తూ, సమ్మెను ఆపివేయడానికి ప్రభుత్వం తీసుకున్న గట్టి చర్యలు సమర్థనీయమన్నారు. సరిపోలనలో కల్లోలపరిస్థితులు ఏర్పడకుండానికి పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం చూస్తూ కూర్చోజాల దన్నారు.

ప్రతిపక్షాలు నిస్సహాయత గురించి మాట్లాడుతూ, ఇప్పటి పరిస్థితి ఏర్పడడం ప్రారంభంలో నాలుగు రాష్ట్రాలలో జరిగినప్పుడు మధ్యంతర ఎన్నికలకు ముందు, రామ కోల్పోయిన సలుకుబడిని తిరిగి సాధించాలని ప్రయత్నిస్తున్నట్లు, ఈ తీర్మానంవల్ల స్పష్టమవుతున్నదని శ్రీ యాదవ్ అన్నారు. న్యాయవిచారణ జరుగుతున్న కేంద్రప్రభుత్వోద్యోగులపై తేసులను గురించి పార్లమెంటు చర్చించ పిలులేదని ఆయన చెప్పారు.

ఇంద్రప్రస్థ భవనం సంఘటనలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇది నిజంగా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం దీనికి విచారం వ్యక్తం చేసిందని, ప్రతివారు దీనికి విచారించాలని అన్నారు.

శ్రీ ఎం. ఎల్. సోంధి (జనసంఘం) మాట్లాడుతూ, తమకు నిజమైన జస్టిస్ జరగవలసిన సెటిలికన్నీరు కాదని అన్నారు.

మసానీ ప్రసంగం

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసానీ మాట్లాడుతూ, ఈ పరిస్థితిపై తమపార్టీ పైభరి ఇచ్చ వ్యక్తపరిచిందని, రెండు మచులిక కారణాలవల్ల తమపార్టీ ఈ తీర్మానాన్ని బలపరచడంలేదని అన్నారు.

ఒక కారణం ప్రతిసారీ అవిశ్వాస తీర్మానాలు, హాటెత్తే చర్చలు ''పూరకంపుడు మాటలుగా'' తయారైనవి, హాటెత్తే ప్రసాదమైన భావం ఏదీ లేకుండా వుందని అన్నారు.

రెండవది సెప్టెంబర్ 19 వ తేదీన జరిగిన సమ్మె పూర్తిగా అక్రమమని, తమపార్టీ భావిస్తున్నదని ఆయన అన్నారు. తమపార్టీ న్యాయశాస్త్ర దృష్టిగుణమని సమర్థించజాలదని, ఆరోజున కేంద్రప్రభుత్వోద్యోగులు లంబుకు ప్రయత్నించారని అన్నారు.

జరిపిదగ్గిన ఈ సమ్మెప్రభుత్వం కనీసం ఒక స్థాయి అయినా సఫలంగా నడపగలిగింది శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతో ధైర్యం ప్రదర్శించడం తమకు సంతోషం కలిగించిందని శ్రీ మసానీ అన్నారు.

ఇతర ప్రతిపక్షాల సభ్యులు సమర్పించిన అవరోధాల సభ్య స్వతంత్రపార్టీ నాయకుడు తనే ప్రసంగం కొనసాగిస్తూ, ప్రభుత్వం తన సిబ్బందికి చాలా సహేతుకమైన రాజభూభాగాన్ని నూరించిందని, అవసరప్రాతిపదికపై కనీస వేతనం నిర్ణయించే సమస్యపట్టి సిబ్బంది అన్న కోర్కెలను సమంజసంగా పరిశీలించడానికి సంసిద్ధత వ్యక్తం చేసిందని అన్నారు.

నల్గొండ జిల్లా కాంగ్రెసు సంఘం

అధ్యక్షులుగా టి. లక్ష్మారెడ్డి ఎన్నిక

హైదరాబాద్, నవంబరు 11: నల్గొండ జిల్లా, కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ టి. లక్ష్మారెడ్డి నిన్న రాత్రి నల్గొండలో జరిగిన జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. నరసింహారెడ్డి, డాక్టర్. కె. శ్రీనివాసప్రసాదు, కోశాధికారిగా శ్రీ టి. వెంకటనారాయణ, కార్యదర్శులుగా శ్రీ చాదా గోపాలరెడ్డి, శ్రీ వాసుదేవరావు ఎన్నికైనారు.

కార్యవర్గ సభ్యులుగా యీ క్రిందివారు ఎన్నికైనారు: శ్రీయుతులు పి. నరసింహారావు, పి. సోమశేఖరరెడ్డి, కె.పురుషోత్తమరెడ్డి, ఎ. పున్నారెడ్డి, వి.పురుషోత్తమరెడ్డి, సి. మల్లారెడ్డి, ఆర్. రాజేశ్వరరావు, పి. కృష్ణారెడ్డి, ఎం. నాగేశ్వరరావు, రాజరత్నం, ఎం. ధర్మారెడ్డి, కె. వెంకటరామారావు, జి. నారాయణరెడ్డి, నిమ్మల రాములు, కాశీరామ్, స్వామి శ్రీ కైలం, కె. రామకృష్ణారెడ్డి, వి. రామలింగారెడ్డి, కుసూరి కనుమయ్య.

రాష్ట్రంలో చెరకుధర తగ్గింపు జరగదు

ముఖ్యమంత్రి హామీ : రైతుల సంఘం ఉపాధ్యక్షుడు పద్మనాభరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 11: రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన ప్రకారం చెరకు టన్నుకు 100 రూపాయలు చెల్లించడానికి నిరాకరిస్తే, రాష్ట్రంలోని ప్రైవేటు చక్కెర ఫ్యాక్టరీలను స్వాధీనపర్చుకోవలసిన పని, రాష్ట్ర చెరకు రైతుల సంఘం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తి చేసింది.

సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పద్మనాభరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తన సిఫార్సులను వెనుకకు తీసుకుంటే ముఖ్యమంత్రి తనకు హామీ ఇచ్చారని కొనియాడారు.

మిల్లువారు ప్రతిపాదించిన 80 రూపాయల ధరకు చెరకు నమ్మలు చేయడానికి రైతులు సిద్ధపడగలరని ఆయన చెప్పారు. ఒత్తిడులు, బెదరింపులు జరిగినప్పటికీ తూర్పు గోదావరి జిల్లాలోని చాగల్లు, బెల్లూరు ప్రాంతాలలోని రైతులు చెరకు నమ్మలు చేయడానికి నిరాకరించారని ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో మొత్తం 15 కోట్ల రూపాయల పెట్టుబడితో పది ప్రైవేటు చక్కెర ఫ్యాక్టరీలు గలవని ఆయన అన్నారు. ఈ ఫ్యాక్టరీలను జాతీయం చేయాలని ప్రభుత్వం నిర్ణయిస్తే ప్రభుత్వానికి ఆర్థిక సహాయం చేయుదనీ చెరకు రైతులు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు.

టన్నుకు 80 రూపాయల ధరకు సహకార చక్కెర ఫ్యాక్టరీలను చెరకు నమ్మలు కొనడానికి రైతులు అంగీకరించారన్న వార్తను ఆయన ఖండించారు. ప్రభుత్వ యాజమాన్యాన్నగల నిజామ్ చక్కెర ఫ్యాక్టరీ ఒక్కటే ప్రభుత్వం సిఫారసు చేసిన ధర చెల్లిస్తున్నదని ఆయన తెలిపారు.

పాకిస్తాన్ యుద్ధ సన్నాహాలు

బలరాజ్ మధోక్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 11 :

శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం నెహ్రూ వాదులు ప్రభుత్వంగా నేడెక్కడ జనసంఘ నాయకుడు శ్రీ బలరాజుమధోక్ అభిప్రాయపడ్డారు.

నెహ్రూ వాదులు జాతీయతా భావం లేదని ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

వారు ఎల్లప్పుడూ ఆలోచించేది అంతర్జాతీయ శ్రేయస్సును గురించో, లేకపోతే స్వార్థాన్ని గురించో మాత్రమే. జాతీయ తత్వం వారిలో కొరవడింది అని శ్రీ మధోక్ అన్నారు. అందువల్లనే, జాతీయ భావం గలవారు త్రోక్కే ''పటేల్ వాదులు'' దేశానికి ఎన్నడూ కావాలని జనసంఘ నాయకుడు అన్నారు. పటేల్‌వాదులు నిజమైన సామ్యవాదులనీ, నెహ్రూ వాదులు మాత్రం సామ్యవాద వ్యతిరేకులనీ శ్రీ మధోక్ పేర్కొన్నారు.

పాకిస్తాన్ యుద్ధానికి సన్నాహాలు చేసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. బహుశా ఇంకొక ఆరునుంచి 12 నెలలో పాకిస్తాన్ సరిహద్దులలో మళ్లీ దురాక్రమణ జరిపే సూచనలు తనకు కనిపిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొన గలిగే విధంగా కేంద్రప్రభుత్వం సంసిద్ధం కావడం లేదని శ్రీ మధోక్ అన్నారు. వియత్నాంలో యుద్ధంపై రుచి మరిగిన చైనాకూడా సమయంకోసం పాంచి చూస్తున్నట్లుగా కూడా ఆయన సందేహం చెప్పారు.

అలీఘాబాద్, నవంబరు 11 : జైనాన్ విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకులు కొంతమంది ఉన్నారని అల్లాబాద్ విశ్వవిద్యాలయం బాయర్ హాస్టల్లుపై సాయుధ పోలీసులు గత రాత్రి దాడి చేశారు.

ఫాదర్ ఫెరర్ రాకపై ముఖ్యమంత్రిమౌనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 11 : బేగంపేట విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులు ఫాదర్ ఫెరర్ నేడు ఇక్కడకు వస్తున్నట్లు ముఖ్యమంత్రి దృష్టికి తేగా ఆయన ఏమీవంటే వ్యాఖ్యానం చేయలేదు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఢిల్లీనుంచి బెంగుళూరు వెడుతూ బేగంపేట విమానాశ్రయంలో కొంతసేపు ఆగారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయనను పలకరించడానికి అక్కడికి వచ్చారు.

అదే విమానంలో ఢిల్లీనుంచి రాష్ట్ర మంత్రులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, శ్రీ కె.వి. నారాయణరెడ్డి, ఫాదర్ ఫెరర్ అక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో అనేక మంది విలేకరులను చూసి, ''ఇంత మంది వచ్చారు. ఇవాళ ఏమిటి విశేషం'' అని ముఖ్యమంత్రి సవ్యంగా అడిగారు.

ఫాదర్ ఫెరర్ నవ్వుతూనే చెప్పగా, ''ఈ విమానంలో వస్తున్నాడా ?'' అని ముఖ్యమంత్రి సవ్యంగా పరోక్ష ప్రశ్న వేశారు.

''ఏమో లెండి నేను మాత్రం మీరు కాంగ్రెసు అధ్యక్షుని చూడడానికి వచ్చారని అనుకుంటున్నాను'' అని అందరి సమక్షం మధ్య అంటూ ఆయన అక్కడినుంచి వెళ్లిపోయారు.

విమానంనుంచి దిగగానే కాంగ్రెసు అధ్యక్షునితో ముఖ్యమంత్రి విమానాశ్రయంలో ఒక గదిలో సంభాషిస్తూ ఉండగా, అదే సమయంలో పరోక్ష హాలులో విలేకరులతో ప్రసంగిస్తున్న ఫాదర్ ఫెరర్ తాము వెళ్లేలోపు ముఖ్యమంత్రిని కలుస్తామని అన్నారు.

''ముఖ్యమంత్రి ఇప్పుడు ఇక్కడే ఉన్నారు, ఇప్పుడే కలుస్తారా ?'' అని ఒక విలేకరి అడగా ''ఆయన ఇక్కడే ఉన్నారా ?'' నేను ఇక్కడినుంచి వెళ్లే లోపుగా కలుస్తానులెండి'' అని మాత్రం ఫెరర్ జవాబు చెప్పారు.

ఫాదర్ ఫెరర్ హైదరాబాద్ రాక

(1వ పేజీ తరువాయి)

వాంఛిస్తున్నామని ఆయన అన్నారు.

బేగంపేట విమానాశ్రయంలో ఫాదర్ ఫెరర్ సమూహం దిగగానే లక్ష్యంతో ఆయన కోసం కాచుకుని ఉన్న పత్రికా ప్రతినిధులు ఆయనను చుట్టుముట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. అన్ని ప్రశ్నలకు ఆయన సవివరంగా సమాధానాలు ఇచ్చారు.

ప్రజలచేత మతం మార్పించే ఉద్దేశంలో తాము ఇక్కడికి రాలేదని చెప్పారు. ''మతం మతంపైన రాకపోతే సమస్యలు ఉంటుంది. ఆ సమస్యల్ని పెడగొట్టే ఉద్దేశం నాకు లేదు'' అని ఫెరర్ అన్నారు.

అయితే మహారాష్ట్రలో విదేశం ఏందుకు ప్రారంభమైనదని అడగ్గా, ''అది కేవలం అపార్థాలవల్ల జరిగి తరువాతనే మనిషి ప్రజలు సరిగ్గా అర్థం చేసుకోలేదు'' అని ఆయన జవాబు చెప్పారు.

మహారాష్ట్రలో ప్రజలచేత ఫాదర్ ఫెరర్‌ను తరుమగొట్టి (క్రైస్తవమతాన్ని ఆదరించిన పేర్లు) ప్రజలు విముక్తిపొందారు, ఇలాంటి ప్రభుత్వం రాష్ట్రంలోని అడుగుపెడ్డ ఆయన బహిష్కరించడం చిమపరులను చిరిలేదు.

మరి ప్రజలలో ఘర్షణలే ఆపాలు పెగుల్చడానికి మీరు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ సహాయాన్ని కోరలేదా అని అడగ్గా, తాము శ్రీ నాయక్‌ను కలుసుకొన్నామని, కాని ఆయనకు తప్పుడు సమాచారం అందజేయబడినప్పుడు ఆయన ఏమి చెయ్యగలరని ఫాదర్ ఫెరర్ జవాబు చెప్పారు. కొన్ని ఉద్దేశ్యపూర్వకంగా ఉన్నవారు కేవలం ఇతరుల సమాచారం పైననే ఆధారపడవలసి ఉంటుంది అని ఆయన చెప్పారు. శ్రీ నాయక్ మాత్రం చాలా మంచి వ్యక్తి అని ఆయన చెప్పారు. ''ఈ ఆపోజిషన్ త్వరలోనే కాలగర్భంలో కలిసిపోగలదనే విశ్వసిస్తున్నాను'' అని ఆయన చెప్పారు.

ఢిల్లీ ఉపాధ్యాయుల మౌనప్రదర్శన

న్యూఢిల్లీ, నవంబరు 11: దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి వచ్చిన వేలాది ప్రాథమిక ఉపాధ్యాయులు నేడు ఎర్రకోట నుంచి మవునంగా పూర్వేగంపు జరిపారు. బోట్‌క్లబ్‌వద్ద సమావేశమైనారు. ఉపాధ్యాయులపట్ల కేంద్రం వైఖరిని నిరసించారు.

పార్లమెంటు సభ్యుని ద్వారా పది అంశాలు గల కోర్కెల పత్రాన్ని నేడు పార్లమెంటులో ప్రధానికి సమర్పిస్తామని ఉపాధ్యాయులసంఘం అధ్యక్షుడు శ్రీ హీరాలాల్ పట్వారీ చెప్పారు.

రాష్ట్రపతి ఎన్నికలు

ఆకాశవాణి

బుధవారం, నవంబరు 13

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ—6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 గానసుధ 7.45 సంకీర్తనం 8.30 టి. ఆర్. సుబ్రహ్మణ్యం.

మ— 11.45 ఉన్నత పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ.

సా—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్యప్రకటనలు 6.30 వ్యవసాయ సమాచారం 7.15 తెలుగు పాట 7.30 ఛత్రపతి 7.45 భగవద్గీత 8.30 టి. ఆర్. సుబ్రహ్మణ్యం 9.45 లలిత సంగీతం 10.00 గానసుధ 10.40 జనగణమన.

హైదరాబాద్ - బి

కడప (333.3 మీటర్లు)

అనంతపురం (322.6 మీటర్లు)

సా. 5.55 సంధ్య 6. 10.40 సమాప్తి

(283 మీటర్లు)

మ— 2.20 సమాప్తి సంగీత 2.50 సమాప్తి సంగీత.

సా —8.30 శాస్త్రీయ సంగీత 8.30 యుగళగీత 8.45 జానపదగేయాలు 9.00 చిత్రపటాలు 10.00 మళ్లీ కార్యక్రమమన్నారు 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 సంగీత పాఠము.

మ— 11.45 ఉన్నత పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం.

సా—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వ్యవసాయ బృందం 6.30 ఆంధ్రప్రదేశ్ జానపదగేయాలు 6.45 తెలుగుబాట 7.15 సంగీతము 7.45 వాద్యచిత్రము 8.00 కైలాస—(నాటిక) 8.30 చిత్రజగరంగిణి 9.45 లలిత సంగీతం 10.00 హిరాబాయ్‌బరోడేకర్ 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీటర్లు)

ఉ—6.00 వందేమాతరం 6.45 సంగీతాభ్యాసం 7.30 రాయలసీమ అనుబంధాలు—వాచస్పతి 8.45 చిత్రగానం 9.15 పి. రంగనాయకి, వయోలిన్ 9.45 వాద్యసంగీతం—వీణ 10.00 పి. కౌసల్య 10.30 మధుర గీతం.

మ— 11.30 అంగ్లపాటలు 1.30 వాద్య గోష్ఠి 1.45 చిత్రగానం.

సా—5.30 సంగీత పాటలు 5.45 సమస్యాపాటలు 6.45 చిత్రగానం 9.30 పి. రంగనాయక

54 సం॥లు మానవ శరీరంలో దాగిన తుపాకీ గుండు

వాలెన్స్ ఫ్రాన్స్ నవంబరు 11: వయోవృద్ధుడైన ఫ్రెంచి మతగురువు ఫాదర్ క్విన్టోన్ అనే ఆయనకు నడుం నొప్పి వెన్నెముకలో పోటు వస్తూ వుంటే వైద్యులచేత పరీక్ష చేయించుకున్నాడు. 80వ పడిలో అట్టిది సహజమే అయినా వైద్యులు అతని వీపుకు ఎక్స్‌రే చిత్రం తీశారు. అతని శరీరంలో ఎడమభాగంలో తుపాకీగుండు ఒకటి ఉరుకుక్కుని వున్నది. ఇది జర్మన్ రైఫిల్‌గుండు అని వైద్యులు గ్రహించారు.

అప్పుడా వృద్ధునికి ఆశ్చర్యంతో పాటు ఆ "గుండు"మీద మమకారం కూడా పెరిగింది. తనకు 1914లో తొలి ప్రపంచయుద్ధంలో సైనికునిగా వున్నప్పుడు ఒకసారి ప్రాణాపాయం కాస్తలో తప్పిందన్న విషయం జ్ఞాపకానికి వచ్చింది.

ఆగస్టు 15, 1914 లో యీ క్విన్టన్ ఆల్సాషియన్ యుద్ధశిబిరంలో జర్మన్ తుపాకుల గుళ్లవర్షం వెంబడించింది. అతను తప్పించుకున్నాడు కాని గాయం లేకుండా కాదు. ఒక రైఫిల్‌గుండు రానుకుపోయిం దనుకున్నాడు. గాయానికి వైద్యులు చికిత్సచేశారుకూడా. కాని ఆ గుండు రానుకుపోలేదు శరీరంలోకి దూసుకు పోయిందన్న సంగతి 54 సం.లతర్వాత తెలుసుకున్నాడు. ఫాదర్ క్విన్టన్ ఆపరేషన్ వీలులేదన్నాడు. 54 సం.లు నాలో దాగివున్న "యీ నాజీ గుండ"ను యిలాగే తీసుకు మరణిస్తాను. ఒక స్మారకచిహ్నంగా ఒక యోగ్యతా పత్రంగా లోపల వుండనివ్వండిఅన్నాడు.



ఆసియాలోకల్లా పెద్దదైన ఎనువఖనిజం గని బైలదిళ్ల దృశ్యం.

కృష్ణమూర్తి రావుకు లోక్‌సభ జోహార్లు

న్యూఢిల్లీ, నవంబరు 11 : లోక్‌సభ మాజీ ఉపసభాపతి శ్రీ ఎన్. వి. కృష్ణమూర్తి రావు మరణానికి లోక్‌సభ నేడు సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఈయన ఢిల్లీలో క్రిందటి నెలలో మరణించారు.

సభాపతి శ్రీ సంజీవరెడ్డి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ కృష్ణమూర్తి రావుకు జోహార్లు అర్పిస్తూ, ఆయన పార్లమెంటుకు, రాజకీయరంగానికి చేసిన సేవలను ఉగ్గడించారు.

శ్రీ రావు శాంతస్వభావులు, దయార్ద్ర హృదయులనీ, సభ్యులపై యీ గుణగణాలు ప్రభావం ఎంతో ఉండేదనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ రావు ప్రముఖ రాజకీయవేత్త అనీ, ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు ఆయన పూర్తిగా కట్టుబడి ఉండేవారనీ శ్రీమతిగాంధి అన్నారు.

వివిధ రాజకీయ పార్టీల నాయకులుకూడ శ్రీ రావుకు జోహార్లు అర్పించారు. శ్రీయుతులు ఎం. ఆర్. మసానీ (స్వతంత్ర), శ్రీ ఎన్. ఎన్. ద్వివేది (సి. ఎస్. పి), హిరేన్ ముఖర్జీ, (మి.కమ్యూ), ఎ. కె. గోపాలన్ (అ.కమ్యూ) రబిరే (ఎస్.ఎస్.పి), శ్రీ రావును గురించి మాట్లాడారు.

అనంతరం సభ్యులు నిలబడి ఒక నిమిషం పాటు మౌనం పాటించారు.

ఖాట్మండూ, నవంబరు 11 : భారత జాతీయరక్షణ కళాశాలకు చెందిన 41 మంది వాలుగురోజులు నేపాల్‌లో పర్యటించి, నిన్నను స్వదేశానికి ప్రయాణమై వెళ్లిపోయారు.

విశ్వవిద్యాలయాలకు రాజకీయ స్పర్థల ముప్పు

ప్రధాని ఆందోళన : బెనారస్, అల్లాబాద్ అల్లర్లపై కాంగ్రెసు పార్టీలో చర్చ

న్యూఢిల్లి, నవంబర్ 11 :

విశ్వ విద్యాలయాలలో రాజకీయ స్పర్థలు పెచ్చుమీరుతూ విద్యా వ్యాపారాన్ని దెబ్బతీస్తూ ఉండటంపట్ల ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ విచారం వ్యక్తం చేశారు ఈ పరిస్థితిని సర్వవిధాల ప్రతిఘటించవలసిందని కాంగ్రెసు వాదులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

బనారస్, అల్లాబాద్, లక్నో, గోరక్‌పూర్ విశ్వవిద్యాలయాలలో క్రమశిక్షణ లోపించినట్లు వెలువడిన వార్తలను పురస్కరించుకుని శ్రీమతిగాంధి పార్లమెంటు కాంగ్రెసు పార్టీ కార్యవర్గ సమావేశంలోనూ, ఆ తరువాత సర్వసభ్య సమావేశంలోనూ కూడా తీవ్రమైన ఆందోళన వెల్లడించారు.

దవర్జన్యచర్యలకు పాల్పడుతున్నది కొద్ది మంది విద్యార్థులుమాత్రమే అయినా, వాటికి అభిస్తున్న ప్రచారాన్ని బట్టి, విద్యార్థిలోకమంతా తిరుగుబాటు జరుపుతున్నారనే అభిప్రాయానికి అవకాశమేర్పడుతున్నదనీ, విద్యార్థుల సాధక బాధకాలను, ఇలాంటి దవర్జన్యకాండనుంచి వేరు పరచేందుకు కాంగ్రెసు వాదులు కృషి చేయాలనీ ఆమె సూచించారు.

గతంలో ఉత్తరప్రదేశ్‌లో కనీసం కాంగ్రెసువాదులైనా విద్యార్థుల వినాశకర పంథానుంచి తప్పించగలిగేవారని ఆమె అన్నారు.

కార్యవర్గ సమావేశంలో విద్యామంత్రి డా. త్రిగుణసేన్ మాట్లాడుతూ, బనారస్ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల అల్లర్లను అణచివేసేందుకు గత నెలలో తాము తీసుకున్న చర్యలను వివరించారు

ఆ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునకు అక్టోబరు 25వ తేదీన తాముప్రాసిన ఒక లేఖలో అల్లర్లను గూర్చి నివేదిక పంపవలసిందని కోరామనీ, నివేదిక పంపేముందు ఈ లేఖను కార్యవర్గం ముందు ఉంచవలసివస్తుందని ఆయన ప్రత్యుత్తరమిచ్చారనీ డా. సేన్ చెప్పారు.

విశ్వవిద్యాలయాలలో విద్యాసంబంధమైన కార్యక్రమాలను దెబ్బతీస్తున్న రాజకీయ వైషమ్యం నానాటికి పెరుగుతున్నందుకు ప్రధాని తన విచారాన్ని వెలిబుచ్చారు. ఈపరిస్థితిని శాంతశక్తులా నిరోధించ వలసిందిగా కాంగ్రెస్ వాదులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

దవర్జన్య చర్యలలో కొద్ది మంది విద్యార్థులు మాత్రమే పాల్గొంటున్నప్పటికీ, మొత్తం విద్యార్థిలోకమంతా తిరుగుబాటు చేస్తున్నదనే భావం ప్రజలలో కల్గించేందుకు విస్తృత ప్రచారం యిస్తున్నారని ఆమె అన్నారు.

గతంలో కనీసం ఉత్తరప్రదేశ్‌లోనైనా కాంగ్రెస్‌వాదులు విద్యార్థుల విచ్ఛిన్నకర మార్గాలను అవలంబించకుండా చేసేవారని ఆమె చెప్పారు.

ఆ మీదట తాము మళ్లీ ఒక లేఖప్రాశామనీ, తక్షణం వ్యక్తిగతంగా ఒక నివేదిక పంపి, కార్యవర్గ సభ్యులకు దానిని ఆ తరువాత పంపవలసిందిగా ఆయనకు ఆ లేఖలో సూచించామనీ, ఆయన జవాబుకోసం ఎదురు చూస్తున్నామనీ విద్యామంత్రి తెల్పారు.

బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆందోళన యావత్తు ఉపాధ్యక్షునకు సంబంధించి జరుగుతోందనీ, సంయుక్త సోషలిస్టులు,కమ్యూనిస్టులు ఒకవైపున, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం మరొకవైపున ఉండి తీవ్రంగా పోటీ పడుతున్నవనీ డా. సేన్ చెప్పారు. ఉపాధ్యక్షుడు పాట్నా వెళ్లినప్పుడు ఎలాంటి అల్లర్లు జరుగలేదనీ, కాని ఆయన తిరిగిరాగానే మళ్లీ గొడవ ప్రారంభమైనదనీ, నవంబరు 8 వ తేదీన పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైనందున పోలీసులు జోక్యం కల్పించుకొనవలసి వచ్చిందనీ కూడా ఆయన తెలియజేశారు.

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు, అధ్యాపకులకు మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు కలవని డా. సేన్ అన్నారు. అల్లాబాద్, లక్నో విశ్వవిద్యాలయాలలో అల్లర్లు ఇందుకు భిన్నమైనవనీ, అవి ఉపాధ్యక్షునకు సంబంధించి జరుగుతున్న అల్లర్లు కావనీ తెల్పారు. లక్నో విశ్వవిద్యాలయానికి సంబంధించినంతవరకు, కొందరు కాంగ్రెసు అభిమానులుసైతం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం సలుకుబడిని ప్రతిఘటించే దృష్టితో సంయుక్త సోషలిస్టుపార్టీ తోడ్పడుతున్నారని ఆరోపణలు స్వేచ్ఛగాచేయబడుతున్నవనీ వివరించారు.

ఈ విషయమై జరిగిన చర్చసందర్భంగా శ్రీ ఎం. తిరుమల ప్రసంగిస్తూ, ఈ గొడవల కన్నిటికీ ప్రతిపక్షాలే కారణమన్నారు.

శ్రీ పేర్రవత బారువా మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల ఎన్నికనుచేందుకు అనుసరిస్తున్న ఎన్నికపద్ధతే ఈ అల్లర్లకు కారణమన్నారు.

శ్రీమతి సుచేతకృపలానీ ప్రసంగిస్తూ, బెనారస్ విశ్వవిద్యాలయంలో అల్లర్లు సాగిస్తున్న విద్యార్థుల స్త్రీలపైన కూడా దుర్జన్యం జరపటం, వారికి చిరిగి విశ్వవిద్యాలయంలో ప్రవేశం లభించడం వాస్తవమేనా ? అని అడిగారు.

డా. సేన్ : దురదృష్టవశాత్తు అది నిజమే.

విద్యార్థుల అరెస్టు

అల్లాబాదు, నవంబరు 11 : అల్లాబాద్ విశ్వవిద్యాలయంలో [illegible] సమ్మె జరిపింది లగాయతూ అరెస్టు చేయబడిన విద్యార్థుల సంఖ్య 18కి పెరిగింది. బెనారస్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇద్దరు విద్యార్థులు సహా మొత్తం ఏడుగురు విద్యార్థులనుమొన్న రాత్రి ఇక్కడ అరెస్టు చేశారు.

బెనారస్ విశ్వవిద్యాలయానికిచెందినకొందరు విద్యార్థులు ఇక్కడ ఒక హాస్టల్‌లో ఉన్నారని తెలిసి పోలీసులు ఆ హాస్టల్‌పై రాడి జరిపి ముగ్గురిని అరెస్టు చేశారు.

మిగతా నలుగురిని నిషేధపుటుత్తర్వులు ధిక్కరించినందుకు అరెస్టు చేశారు.

రాజ్‌నారాయణ్ సూచన

వారణాసి, నవంబరు 11 : ప్రస్తుత ఉపాధ్యక్షుడు పదవీస్వీకారం చేసింది లగాయతు బెనారస్ విశ్వవిద్యాలయంలో నడిచిన వ్యవహారంగూర్చి న్యాయమూర్తిచేత విచారణ జరిపించాలని సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రాజనారాయణ నిన్న ఇక్కడ సూచించారు.

విశ్వవిద్యాలయం ఆవరణనుంచి పోలీసు పి. ఎ. సి. సిబ్బందిని తక్షణం ఉపసంహరించాలనీ, విద్యార్థి నాయకులను బహిష్కరిస్తూ జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలనీ, అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలనీ, ఉపాధ్యక్షుణ్ణి తొలగించాలనీ కూడా ఆయన కోరారు.

పోలీసులు, పి. ఎ. సి. సిబ్బంది అమాయకులైన పలువురు అధ్యాపకులను, విద్యార్థులను కొట్టినట్లు తమకు అందిన సమాచారం తెల్పుతోందని వివరించారు.

తంతితపాలాశాఖకు స్వతంత్ర ప్రతిపత్తి

రాష్ట్రగవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ సూచన: వారోత్సవాల ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 11 :

తంతి, తపాలా శాఖను కూడా రైల్వేశాఖ వలె స్వతంత్ర ప్రతిపత్తిగల మండలి ఏర్పడినందువల్ల సమస్యలు పరిష్కారమవుతాయని అందువల్ల ఉద్యోగులలో ఆత్మశాంతి ఉండక మనోవేదనతో తమ విధులపట్ల శ్రద్ధతగ్గిపోతుంది. క్రమశిక్షణ లోపిస్తుంది. ఈ పరిస్థితి యీరోజున చూస్తున్నామని. ఇది ఏ శాఖగానీ ప్రజలకు దేశానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు అని శ్రీ దేశాయ్ అన్నారు.

ఉద్యోగులతో ఎంతవరకు సంతృప్తి, మనశ్శాంతి ఉంటాయో అంతవరకు దేశం ముందుకు నడుస్తుందని ఆయన అన్నారు. "జీతభత్యాల విషయంలో అయితే సంప్రతింపులు జరుపుకోవచ్చు. కాని సాంఘికసంక్షేమ విషయంలో ఆ అవకాశం లేదు. ఈ సమస్య నియామకుల మానవతా దృక్పథంపైన ఆధారపడి ఉంటుంది" అని గవర్నర్ అన్నారు.

గృహవసతిసమస్య పరిష్కారమయేవరకు దేశంలో ఉద్యోగుల బదిలీలు ఎంతవరకు తగ్గిపోతే అంతమంచిదని ఆయన వాదించారు. గృహవసతి, విద్య, వైద్య సౌకర్యాలు, ఉద్యోగులకు కల్పించవలసిన బాధ్యత యజమానులదని ఆయన అన్నారు. ఈ మూడు సమస్యల పరిష్కారానికి, కేంద్రప్రభుత్వం ముందుముందు ఎక్కువ నిధులు కేటాయించగలదని ఆశిస్తున్నామన్నారు.

తంతితపాలా సౌకర్యం జాతీయ జీవనంలో ఒక ముఖ్యమైన భాగమని ఆయన చెప్పారు. ఈ సౌకర్యం బాగా మెరుగుపరచడానికి ఈ శాఖ చేస్తున్న కృషి సాధిస్తున్న ఫలితాలకు గవర్నర్ అభినందనలు తెలిపారు.

ప్రారంభంలో పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ రామచందాని గవర్నర్‌కు స్వాగతం చెబుతూ ప్రజల అవసరాలను తీర్చడంలో ఉద్యోగుల బాధ్యతను జ్ఞాపకం చేయడానికి ఉద్యోగుల నిధినిర్వహణలో ప్రజలు సహకరించవలసిన అవసరాన్ని ప్రజలదృష్టికి తేవడానికి ఈ వారోత్సవాలు జరుపుతున్నామని చెప్పారు.

తంతితపాలాశాఖ ఆంధ్రమండలం గత ఎనిమిది సంవత్సరాలలో సాధించిన ప్రగతిని వివరిస్తూ, ఆంధ్రలో కోస్తాప్రాంతాలలో హైదరాబాద్‌ను కలిపే కో—యాక్సియల్ కేబుల్ కార్యక్రమం చురుకుగా జరుగుతున్నదన్నారు. హైదరాబాద్, వరంగల్, విజయవాడ, తెనాలి, గుంటూరుల మధ్య మైక్రోవేవ్ సంబంధాలు ఏర్పాటు చేసే పథకం ఒకటి ప్రభుత్వ ఆమోదాన్ని పొందిందని ఆయన చెప్పారు. ఈ పథకాలు నాలుగవ ప్రణాళికలో పూర్తికాగలవని ఆశిస్తున్నామని శ్రీ రామచందాని చెప్పారు. ఈ మూడు వారోత్సవాలలో ప్రత్యేక పోస్టు సౌకర్యాలు ఉద్యోగుల సంక్షేమం, తపాలా బిళ్లల పొదుపు కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని కూడా చెప్పారు.

మేయర్ శ్రీమతి కుముద్‌నాయక్ పలు పురు నగర ప్రముఖులు, అధికార అనధికారులు ఈ సభకు హాజరయినారు.

పెరిపోసుల జిల్లాసేవేజర్ శ్రీ కె. ఎల్. రెడ్డి వందనసమర్పణచేస్తూ, పెరిపోసు నిర్వహణ మరింత మెరుగుపరచి సమర్థవంతం చేయడానికి జరుగుతున్న కృషిని వివరించారు.

'అయూబ్ పాలన వ్యతిరేకించండి'

పాకిస్తాన్ ప్రజలకు భుట్టో విజ్ఞప్తి

లాహోర్, నవంబరు 11:అయూబ్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించే ఉద్యమాన్ని కొనసాగించవలసిందిగా పాకిస్తాన్ మాజీ విదేశాంగమంత్రి, పీపుల్స్‌పార్టీ అధ్యక్షుడు అయిన శ్రీ భుట్టో పాకిస్తాన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రభుత్వానికి ఇక ఎంత మాత్రం అధికారంలో ఉండే తాహతు లేదని శ్రీ భుట్టో చెప్పారు. ప్రజానీకం మేల్కొన్నదని దీనిని బుజువు చేయడానికి వారు కృత నిశ్చయంతో ఉన్నారనీ అన్నారు. ఈ ప్రభుత్వం అంత్య దశలో ఉన్నట్లు తమకు కనిపిస్తున్నదన్నారు.

పోలీసు కాల్పులలో మరో విద్యార్థి మృతి

రావల్పిండికి 128 కిలో మీటర్లదూరంలోని నౌషేరాలో నిన్న సాయంకాలం ప్రదర్శన జరుపుతున్న విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపగా ఒక విద్యార్థి మరణించాడనీ, మరో విద్యార్థి గాయపడ్డాడనీ రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

పరిస్థితిని అదుపులోనికి తెచ్చేందుకు సైన్యాన్ని పిలిపించవలసి వచ్చిందని కూడా పేర్కొన్నారు.

రావల్పిండిలోను, పశ్చిమ పాకిస్తాన్‌లో ఇతర ప్రాంతాలలోను విద్యార్థుల ఆందోళన కారణంగాకరాచీవిశ్వవిద్యాలయాన్నమూసివేశారు.

రాజకీయ కార్యకలాపాలలో విద్యార్థుల జోక్యాన్ని నిషేధిస్తూ కొంతకాలం క్రితం అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ జారీ చేసిన ఉత్తర్వును ఉపసంహరించవలసిందని కోరుతూ విద్యార్థులు అప్పుడప్పుడు సమ్మె చేస్తూనే ఉన్నారు.

నౌషేరాకు 40 మైళ్ల దూరంలోని బార్సాదాలోను, కోహాట్‌లోను కూడా విద్యార్థులు ప్రదర్శనలు జరిగాయి.

బందరు, నవంబర్ 11 : శ్రీ గాయత్రీ పీఠాధిపతులైన శ్రీ శ్రీ విద్యాశంకర భారతీ స్వామివారి 74 వ జన్మ దినోత్సవం, బందరు శంకర మఠములో జరిగింది. శ్రీవారి శిష్యులు పాల్గొని ఆయుష్యహోమం, జపములు జరిపించి శ్రీ వారి ఆయురారోగ్యములకై శ్రీ గాయత్రీమాతను ప్రార్థించారు. శ్రీ శృంగేరి జగద్గురువులును, శ్రీ కామకోటి జగద్గురువులును ఆ సమయమునకు పంపిన, మంత్రాక్షతలు, కుంకుమ, ప్రసాదములను శ్రీ వారు ధరించారు.

30 మీటర్ల ఎత్తున తల్లీ బిడ్డలమృతి

'సుడిగాలి' ఫలితం

క్లెవిన్టన్ (ఫ్లోరిడా)నవంబరు 11: ఇక్కడి కార్మికవాడలో ఒక యువతిని ఆమె కుమారుని తమ మోటార్ శకటంపై వుండగానే బ్రహ్మాండమైన సుడిగాలివచ్చి ఎత్తుకు పోయి తన పొట్టను పెట్టుకుంది. ఇక్కడకు వంసవచ్చి శిబిరాలు వేసుకొన్న కార్మికులవాడను ముప్పిరిగొని ముప్పుతిప్పలు పెట్టిన యీ సుడిగాలి ఉగ్రంగా సుళ్లు తిరుగుతూ 20 సం.ల బ్రిమాహెర్రేర్ అనే యువతిని 2 సం.ల ఆమె కుమారుడు పాల్‌ను 30మీటర్‌ల ఎత్తుకు ఎగరేసుకుపోయి అక్కణ్నించి క్రింద పారేసింది.

ఈ దుర్ఘటన శనివారం రాత్రి జరిగింది. ఈ సుడిగాలి కార్మిక శిబిరాలను చిందరవందర చేసింది. ఫ్లోరిడా మీదుగా యీ సుడిగాలి ప్రయాణం చేసి దారిలో అపారం ధ్వంసం చేసింది.

ఎల్. ఐ. సి. లో కంప్యూటర్లు

నిర్ణయం మారదు : ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లి, నవంబర్ 11 : జీవితబీమా సంస్థ సమర్థంగా పనిచేయడానికి కంప్యూటర్లు అవసరమని, అందువల్ల బొంబాయి, కలకత్తాలలో కంప్యూటర్లను నెలకొల్పాలన్న నిర్ణయాన్ని సవరించడం వాంఛనీయం కాదని భావించడం జరిగిందని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథ్ పహాడియా నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా యిచ్చిన సమాధానంలో తెలిపారు.

ఈ రెండుచోట్ల ఒక్కొక్కటి చొప్పున కంప్యూటర్లు నెలకొల్పాలని 1964 లోనే జీవితబీమాసంస్థ నిర్ణయించిందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పూర్తిగా ఆమోదించిందని ఆయన వివరించారు.

కె. ఎల్. రావు ఢిల్లీకి చేరిక

అమెరికా పర్యటన పూర్తి

న్యూఢిల్లి, నవంబరు 11: కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అమెరికాలో మూడు వారాల పర్యటనను ముగించుకొని నేడు ఇక్కడికి తిరిగివచ్చారు. అమెరికాలోని నదీ లోయల అభివృద్ధి పథకాలను శ్రీ రావు పరిశీలించారు.

డాక్టర్ రావు పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, బ్రహ్మపుత్ర, గంగానదులపై ప్రాజెక్టుల బ్లూ ప్రింట్స్ తయారీకి తమ పర్యటన తోడ్పడగలదని చెప్పారు.

శ్రీ రావు వెంట కేంద్ర జలవిద్యుత్ సంఘం సీనియర్ ఇంజనీరు ఒకరు, అస్సాం ప్రభుత్వ సీనియర్ ఇంజనీరు మరొకరు కూడా వెళ్లారు. వీరు టెన్నెసీ, మిస్సౌరీ, మిసిసిపీ, సాక్రమెంటో నదుల పై కట్టిన ప్రాజెక్టులను, వరద నిరోధక పథకాలను పరిశీలించారు.

మిసిసిపీ నదిలో నీటి పరిమాణం గంగా లేదా బ్రహ్మపుత్రతో సూదిరిగానే ఉండడం వల్ల ఆ నదిపై కట్టిన ప్రాజెక్టులు ఆసక్తిదాయకమైనవి అని శ్రీ రావు అన్నారు. మిసిసిపీ నది పరివాహక ప్రాంతం విస్తీర్ణం సరిగా భారత వైశాల్యంతో సమానమన్నారు. నదీ దిగువ లోతు, మధ్య ప్రాంతాలలో వరద నిరోధానికి అమెరికన్ ఇంజనీర్లు ఎంతో పని చేశారు.

అమెరికా నిపుణులతో విద్యుదాభివృద్ధి కార్యక్రమాలను గురించి, గ్రామీణ విద్యుద్దీకరణను గురించి డాక్టర్ రావు చర్చించారు.

విద్యార్థుల నిరాహార దీక్ష

భువనేశ్వర్, నవంబరు 11 : తమ సాధక బాధకాలను నివారించవలసిందని కోరుతూ ఎదుగురు ఆదివాసి, హరిజన విద్యార్థులు నిన్న ఇక్కడ గిరిజన, గ్రామీణ సంక్షేమ శాఖామంత్రి శ్రీ శంతనుకుమార్‌దాస్ ఇంటి వద్ద నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

అమెరికా విద్యావేత్తవ్యాఖ్య

మసాచుసెట్స్, నవంబరు 11 : సాంకేతిక విజ్ఞానానికి మచ్చుతకైన స్వాతంత్ర్యేచ్ఛకు విరుద్ధమైనదాన్ని కల్పించే ఆత్మసంఘర్షణయే విద్యార్థిలోకంలో అశాంతికి కారణమవుతున్నదని మెసాచుసెట్స్ సాంకేతిక విజ్ఞానసంస్థ అధ్యక్షుడు శ్రీహార్వర్డ్ జాన్సన్ వ్యాఖ్యానించారు.



గోల్డ్ స్పాట్, కిస్మత్, థిమ్‌జిమ్ ఫ్రీ గిఫ్ట్ స్కీమ్

లక్కీ నెంబర్లు

శ్రీ బొప్పన వెంకట కృష్ణారావు – ప్రెసిడెంట్, బాంక్ ఆఫ్ బరోడా
శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు – ప్రెసిడెంట్, చేంబర్ ఆఫ్ కామర్స్
శ్రీ డి సూర్యనారాయణమూర్తి – ప్రెసిడెంట్, రోటరీ క్లబ్
శ్రీ బయ్యన భీమయ్య – సెక్రటరీ, ఆంధ్రా స్టేట్ గన్ షూటర్స్

అధ్యక్షతన పురజనుల సమక్షములో 10-11-68 వ తేదీన ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మా స్టాలు ముందు జరుపబడిన డ్రా ఫలితములు

I st ప్రైజ్	...	ఆల్విన్ మిక్సీ నెం. 1 46 674
II nd ప్రైజ్	...	కెంపరా పోఫా కమ్ బెడ్ నెం. 31 673
III rd ప్రైజ్-2	...	2 బుష్ బాంజో ట్రాన్సిస్టర్స్ 37.307 & 2 05.502
IV th ప్రైజ్-2	...	2 కూల్ హోమ్ ఏరీ ఫాన్స్ నెం. 1 26.248 & 1.56.114
V th ప్రైజ్-2	...	2 బైట్ ఐస్ బాక్సు నెం 1.58.076 & 1 52.252
VI th ప్రైజ్-2	...	2 వారామిత్ థర్మస్ నెం. 2 03 062 & 71 488

* ప్రైజు కూపన్లు గలవారు కూపన్లు ఛచ్చి బహుమతి తీసుకొని పెళ్లగిలందులకు కోరుచున్నాము.

ఇట్టు,
విజయవాడ బాట్లింగ్ కంపెనీ,
రామవరప్పాడు.

NAVIN

లింటాస్-SU. 55-85 TL

మలేసియాలో కమ్యూనిస్టుల అరెస్టులు కొనసాగింపు

ప్రభుత్వ కైవశానికి పెకింగ్ అనుయాయులు కుట్ర పన్నినట్లు వెల్లడి

కువులాలంపూర్, నవంబర్ 11 :

నిన్న మలేసియా పోలీసులు మరో 21 మంది కమ్యూనిస్టు సానుభూతి పరులను, విద్రోహ చింతనగలవారిని అరెస్టు చేయడంతో గత 2 రోజులలోను అరెస్టుకాబడిన విద్రోహ వర్గాలవారి సంఖ్య 137 దాకా పెరిగింది.

కమ్యూనిస్టులు (అతివాదులు) ప్రభుత్వాధికారాన్ని తిరుగుబాటుద్వారా హస్తగతం చేసుకోడానికి కుట్రచేస్తున్నారన్న అనుమానంపై మలేసియా ప్రభుత్వం చేస్తున్న 'గాలింపు' ననుసరించి, 11 మంది స్త్రీలనూ 116 మందిని తొలిరోజు అరెస్టు చేశారు. అజ్ఞాతంగావున్న పలువురు వీరిలో వున్నారు. 11 మందిపై ఎట్టి విచారణ లేకుండానే నిర్బంధంలోకి పంపుకున్నారు. వీరిపైనేం అంతా తెలుసుకోవలసి వున్నది.

మలేసియా హోంమంత్రి ఉపప్రధాన మంత్రి అయిన టున్ అబ్దుల్ రజాక్ ప్రభుత్వం కమ్యూనిస్టు కుట్రను పమ్మి చేయటానికే యీ చర్యలు తీసుకుంటున్నదని ప్రకటించారు.

ప్రభుత్వంపట్ల గల ఆధారం పుష్టిదని, మరికొన్ని అరెస్టులు కూడా జరుగవచ్చునని శ్రీ రజాక్ పేర్కొన్నారు. వీరంతా పెకింగ్ అనుయాయులేనని పెకింగ్‌నుంచి వీరికి రహస్య రేడియో ఆదేశాలు అందుతున్నాయని కూడా శ్రీ రజాక్ వెల్లడి చేశారు.

ప్రధానమంత్రి టుంకూ అబ్దుల్ రహమాన్ కూడా ఒక ప్రకటన చేస్తూ, దేశంలో విద్రోహచింతనకల మలేసియా కమ్యూనిస్టులకు అనేకమంది సానుభూతిపరులు దేశంలో తయారైనారని, వీరిపై నిఘావేసి వుంచవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు.

"శాంతికై కైరో సంసిద్ధత"

ముందుగా ప్రకటించాలని ఇజ్రేల్ విదేశాంగ మంత్రి

జెరూసలెం, నవంబరు 11 : ఈజిప్టు శాంతిచర్చలకు సంసిద్ధమేనని స్పష్టంచేస్తే తప్ప, సమితి ప్రతినిధి డా. గున్నార్ జారింగ్‌కు తాము శాంతిప్రతిపాదనల వివరాలు అందించలేమని ఇజ్రేల్ విదేశాంగమంత్రి అబ్బా యిబన్ ప్రకటించారు. ఈ విషయాన్ని ఇజ్రేల్ ప్రధానమంత్రి లెవిఇష్కోల్ తన మంత్రివర్గానికి వివరించారు.

ఇది యిలా వుండగా, జార్జి గున్నార్ శాంతి కృషి ఫలించి మధ్యప్రాచ్యంలో సైనిక పరిష్కారం కుదరగలదు అని కైరో రేడియో వ్యాఖ్యాత ఒకరు చేసిన ప్రకటనను కైరోప్రభుత్వపక్ష పత్రిక అల్‌అహ్రామ్ ఖండించింది. శ్రీ గున్నార్‌తోసాగే చర్చలకు తగినప్రాతిపదిక లేదని కూడా పేర్కొన్నది.

మద్రాసు సిబ్బందికి కేంద్ర డి. ఎ.

మధురై, నవంబరు 11 : మద్రాసు ప్రభుత్వోద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కరువుభత్యం లభించగలదని, రాష్ట్ర న్యాయశాఖా మంత్రి శ్రీ గోవిందన్ నేడు ఇక్కడ చెప్పారు. కేంద్రం ఇటీవల తన ఉద్యోగులకు కరువుభత్యం పెంచింది.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3. Editor : A. Sambhu Prasad.
Phone : Vijayawada 6667 5226.